DATE: 04-05-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 30

పేజీలు - 08
వెల: రూ 5/-

బుధవారం 04 మే, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



రైస్ మిల్లులపై దాడులతో కొనుగోళ్లకు ఇక్కట్లు
ఇప్పుడే దాడులు చేయాల్సిన పనేంటి?

5లో



సీఎం బొమ్మైని మార్చే ప్రసక్తి లేదు
2023 ఎన్నికల వరకు ఆయనే సిఎంగా ఉంటారు

5లో

చర్చలు, దౌత్యం కోసం ఇరుదేశాలు

# అడుగులు

## ఉక్రెయిన్‌లో తక్షణ కాల్పుల విరమణకు విజ్ఞప్తి

### డెన్మార్క్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి

### మోడీకి డెన్మార్క్ ప్రధాని మెట్టి ఫ్రెడరిక్సన్ స్వాగతం



**డెన్మార్క్,మే3:** ఉక్రెయిన్‌లో తక్షణ కాల్పుల విరమణ, సమస్య పరిష్కారానికి చర్చలు, దౌత్యం కోసం ఇరుదేశాలు విజ్ఞప్తి చేసినట్లుగా మోడీ వెల్లడించారు. యూరప్ పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోడీ.. డెన్మార్క్ వెళ్లారు.
తొలిరోజు జర్మనీలో పర్యటించిన ఆయన.. రెండో రోజున అక్కడి నుంచి కోపెన్‌హాగన్ ఎయిర్‌పోర్టుకు వెళ్లారు. అక్కడ మోడీకి డెన్మార్క్ ప్రధాని మెట్టి ఫ్రెడరిక్సన్ స్వాగతం పలికారు. తర్వాత ఇద్దరూ కలిసి డెన్మార్క్ ప్రధాని అధికారిక నివాసం మానియన్ బోర్గ్‌కు చేరుకున్నారు. అక్కడ ఫ్రెడరిక్సన్.. తన నివాసం మొత్తాన్ని మోడీకి చూపించారు. భారత పర్యటనకు వచ్చినప్పుడు.. తనకు మోడీ గిఫ్ట్‌గా ఇచ్చిన పెయింటింగ్‌ను కూడా ఆమె చూపించారు. ఫ్రెడరిక్సన్ నివాసం ఆవరణలో ఉన్న పచ్చిక లాన్‌లో ఇద్దరూ తిరుగుతూ వివిధ అంశాలపై ముచ్చటించారు. ముఖ్యంగా ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగు పర్చుకోవడంపై చర్చించారు. డెన్మార్క్‌లో తొలిసారిగా పర్యటించిన మోడీ.. ఆ దేశ ప్రధాని ఫ్రెడరిక్సన్‌తో సమావేశం తర్వాత జాయింట్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. తాము భారత్–ఈయూ సంబంధాలు, ఇండో–పసిఫిక్, ఉక్రెయిన్‌తో పాటు పలు ప్రాంతీయ, ప్రపంచ సమస్యలను కూడా చర్చించినట్లు మోడీ తెలిపారు. ఇరుదేశాలు ప్రజాస్వామ్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ, చట్ట నియమాల విలువలను పంచుకుంటాయన్నారు. భారత్–ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు వీలైనంత త్వరగా ముగుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



దేశవ్యాప్తంగా వేడుకగా

# రంజాన్

## రెండేళ్ల తరువాత సజావుగా ప్రార్థనలు

### హైదరాబాద్‌లో ప్రశాంతంగా రంజాన్ ప్రార్థనలు

న్యూఢిల్లీ,మే3 : దేశవ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా నిర్వహించు కున్నారు. కరోనా మహమ్మారి విజృంభణ నేపథ్యంలో దాదాపు రెండేండ్ల తర్వాత... మళ్లీ దేశంలోని అన్ని మసీదులు ముస్లిం సోదరులతో కళకళలాడాయి. సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ పర్వదినం వేళ ... ఢిల్లీలోని జామా మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు మాట్లాడుతూ.. కరోనా కారణంగా గత రెండేళ్లుగా తామంతా ఇండ్లలోనే ప్రార్థనలు నిర్వహించుకున్నామని తెలిపారు. మళ్లీ రెండేండ్ల తర్వాత జామా మసీదుకు వచ్చి సామూహిక ప్రార్థనల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కుటుంబ సభ్యులతో సహా వచ్చి నమాజ్ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. దేశంలో శాంతి నెలకొనాలని ప్రార్థించామన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో మత ప్రార్థనలు ప్రశాంతగా సాగాయి. హైదరాబాద్ మీరాలం ఈద్గా వద్ద ప్రార్థనలు ముగిసాయి. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రంజాన్ వేడుకల నేపథ్యంలో .... ఢిల్లీలో పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. జామా మసీదు పరిసరాల్లో - మిగతా 2లో


# రాహుల్ నైట్‌క్లబ్ పార్టీ

## బీజేపీ విమర్శలకు కాంగ్రెస్ ఘాటు స్పందన

### పెళ్లి వేడుకలను ఇంకా నిషేధించలేదుగా

### విమర్శలు గుప్పించిన సుర్జేవాల, మాణిగం ఠాకూర్

### జవదేకర్ షాంపేయిన్ ఫోటోలు విడుదల



న్యూఢిల్లీ,మే3 : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ%ొా% నేపాల్‌లో వ్యక్తిగత పర్యటనకు వెళ్లారు. ఆ దేశ రాజధాని ఖాట్మండులో జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొన్నారు. మయన్మార్ నేపాల్ దౌత్యవేత్తగా పనిచేసిన భీమ్ ఉదాస్.. తన కుమార్తె మ్యారేజ్‌కు రాహుల్‌ను ఆహ్వానించగా.. ఆయన అక్కడికి వెళ్లారు. ఈ సందర్భంగా ఖాట్మాండులోని - మిగతా 2లో



సిద్దిపేట ఆస్పత్రిలో

# మోకాలు చిప్పల మార్పిడి

## పేషెంట్లకు మంత్రి హరీశ్‌రావు పరామర్శ

సిద్దిపేట,మే3: గాంధీ, ఉస్మానియా హాస్పిటల్స్‌కే పరిమితమైనా మోకాలి చిప్పలు మార్పిడి చికిత్సను త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ప్రారంభిస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో ఇటీవల మోకాళ్ల చిప్పల ఆపరేషన్లు చేయించుకున్న పేషెంట్లను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వారం ఇద్దరికి సిద్దిపేట దవాఖానలో మోకాలి చిప్పలు మార్పిడి ఆపరేషన్ చేస్తాం. ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వెళ్లి డబ్బులు వృథా చేసుకోవద్దని మంత్రి సూచించారు. డబ్బులు ఉన్నవాళ్లు మాత్రమే చేసుకునే మోకాలి చిప్పల మార్పిడి నేడు ప్రభుత్వ దవాఖానల్లో పేద వాళ్లకు కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. సీఎం కేసీఆర్ కన్న కలలు నేడు నిజమవుతున్నాయని మంత్రి తెలిపారు. ఒకప్పుడు ప్రభుత్వ దవాఖానల్లో 30 శాతం ప్రసవాలు అయితే నేడు 56 శాతం అవుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం వల్లనే మోకాలు చిప్పల సర్జరీలు సాధ్యం అవుతున్నాయని ఆయన తెలిపారు. ఈ సర్జరీలకు సుమారు రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది.కానీ ప్రభుత్వ దవాఖానల్లో ఉచితంగానే ఈ సేవలు పొందవచ్చని మంత్రి తెలిపారు.


# 50:50 ఇవ్వాల్సిందే

### కేఆర్ఎంబీకి తెలంగాణ మరోలేఖ


### కేటాయింపులకు మించి ఏపీ వినియోగిస్తోంది

### కట్టడి దిశగా చర్యలు చేపట్టండి

5లో



# ప్రజానాడి




# కొత్త వేరియంట్ కలకలం..

### భారత్‌లో తొలి కేసు నమోదు



**న్యూఢిల్లీ,మే3:** కరోనా మహమ్మారి కొత్త కొత్త వేరియంట్లుగా రూపాంతరం చెందుతూ ప్రజలపై దాడి చేస్తూనే ఉంది.. భారత్‌లో మరి కొత్త వేరియంట్ కేసు నమోదు అయ్యింది.. కోవిడ్ ఎక్స్ఈ వేరియంట్‌కు సంబంధించిన తొలి కేసు భారత్‌లో వెలుగుచూసినట్టు జీనోమ్ - మిగతా 2లో

# కేఏ పాల్ గృహ నిర్బంధం



2లో

## హైదరాబాదీలకు గుడ్‌న్యూస్

### ఎంఎంటీఎస్ ఫస్ట్ క్లాస్ జర్నీ టికెట్ ధర 50 శాతం తగ్గింపు

**హైదరాబాద్,మే3:** హైదరాబాదీలకు గుడ్‌న్యూస్ చెప్పింది ఎంఎంటీఎస్.. పెట్రో ధరల పెంపుతూ వరుసగా రవాణా చార్జీలు పెరుగుతుండగా%ొా% ఎంఎంటీఎస్ మాత్రం టికెట్ ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది.. ఎంఎంటీఎస్ ఫస్ట్ క్లాస్ జర్నీ టిక్కెట్ ధరలు తగ్గిపోనున్నాయి.. ఫస్ట్ క్లాస్ జర్నీ టికెట్ ధర 50 శాతం తగ్గిస్తూ దక్షిణ మధ్య రైల్వే నిర్ణయం తీసుకుంది%ొా% తగ్గించిన ధర ఈనెల 5వ తేదీ నుండి అమలు చేయనున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్ %--% ఫలక్ నుమా %--% లింగంపల్లి మధ్య నడిచే రైళ్లల్లో ప్రయాణికులకు తగ్గించిన టికెట్ ధరలతో ప్రయోజనం చేకూరనుంది. కాగా, పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగిన తర్వాత.. వరుసగా ఆర్టీసీ చార్జీలు, ఇతర చార్జీలను కూడా వడ్డించిన విషయం తెలిసిందే కాగా.. అందుకు భిన్నంగా ఎంఎంటీఎస్ ఫస్ట్ క్లాస్ జర్నీ టికెట్ ధరలను తగ్గించింది.



# రాహుల్ నైట్‌క్లబ్ పార్టీ

**మొదటిపేజీ తరువాయి..**

నైట్‌క్లబ్‌లో రాహుల్ కనిపించారు. ఈ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. నిజానికి ఈ వీడియోను వైరల్‌గా మార్చింది బీజేపీ. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యూరప్ పర్యటనపై రాహుల్‌గాంధీ విమర్శలు చేశారు. రాహుల్‌గాంధీ నైట్ క్లబ్బుల్లో ఎంజాయ్ చేస్తున్నారని, రాహుల్ గాంధీ నైట్‌పార్టీ పొలిటీషియన్ అంటూ బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. తన పార్టీకి, దేశ ప్రజలకు అవసరమైనప్పుడు నేపాల్‌లో రాహుల్ గాంధీ నైట్ పార్టీ చేసుకుంటున్నారని బీజేపీ



దేశంలో సంక్షోభం నెలకొంటే.. సాహెబ్ విదేశాల్లో తిరుగుతున్నారంటూ మోడీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు రాహుల్ గాంధీ. దీనికి బీజేపీ నేత జితేందర్ పాల్ బగ్గా కౌంటరిచ్చారు. ఖాట్మండులోని నైట్ క్లబ్‌లో రాహుల్ గాంధీ కనిపించిన వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. రాహుల్‌గాంధీని ముఖ్యంగా రెండు విషయాల్లో కార్నర్ చేస్తూ విమర్శలు చేస్తున్నారు బీజేపీ నేతలు. నేపాల్‌లో రాహుల్ పర్యటన వ్యక్తిగతమే అయినప్పటికీ.. ఖాట్మండు నైట్‌క్లబ్‌లో చైనా దౌత్యవేత్త యౌ యాంకీతో ఆయన కలిసి ఉండటాన్ని హైలైట్ చేస్తోంది. ఎందుకంటే, చైనా దౌత్యవేత్త యౌ యాంకీపై అనేక ఆరోపణలున్నాయి. గతంలో నేపాల్ మాజీ ప్రధానితో పాటు ఆ దేశంలోని పలువురు రాజకీయ నాయకులను హనీట్రాప్ చేసినట్లుగా కూడా ఆమెపై ఆరోపణలున్నాయి. ఈ విషయాలను బీజేపీ నేతలు ట్రోల్ చేస్తూ.. రాహుల్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇక రెండోది.. కాంగ్రెస్ అధికారం కొనసాగిస్తోన్న రాజస్థాన్‌లో ప్రస్తుతం అల్లర్లు జరుగుతున్నాయి. జోధ్‌పూర్‌లో మత ఘర్షణలు ఉద్రిక్తతకు దారితీస్తున్నాయి. మరోవైపు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ సమయంలో అధికార ప్రతినిధి షాజాద్ పూనావాలా విమర్శించారు. మరోవైపు, రాహుల్ నైట్‌క్లబ్ వీడియోపై కాంగ్రెస్ స్పందించింది. మిత్ర దేశంగా ఉన్న నేపాల్‌లో స్నేహితురాలి పెళ్లికి రాహుల్ వెళ్తే తప్పేంటని ప్రశ్నించారు కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుర్జేవాలా. వివాహానికి హాజరుకావడం చట్టవిరుద్ధమా అని ప్రశ్నించారు. స్నేహం చేయడం నేరమని బీజేపీ నిర్ణయించిందేమో' అని ట్వీట్ చేశారు. 2015లో ప్రధాని మోదీ అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ కుమార్తె వివాహానికి అనూహ్యంగా హాజరైన విషయాన్ని ప్రస్తావిస్తూ సుర్జేవాలా విమర్శించారు. ఇక రాహుల్ నైట్ పార్టీ వీడియోను బీజేపీ నేతలు విడుదల చేయగా%శా%. కాంగ్రెస్ నేతలు కౌంటర్‌కు దిగారు. బీజేపీ నేతల పార్టీ వీడియోలను బయటకు తీస్తున్నారు. మాజీ కేంద్రమంత్రి ప్రకాశ్ జవ్‌దేకర్ ఫోటోను ట్వీట్ చేశారు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ ఠాగూర్. ప్రకాశ్ జవ్‌దేకర్ ఓ పార్టీలో షాంపైన్ బాటిల్ పట్టుకున్న ఫొటోలను ట్వీట్ చేశారు. మొత్తంమీద, ఖాట్మండు నైట్ క్లబ్‌లో రాహుల్‌గాంధీ వీడియో క్లిప్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధంతోపాటు ట్వీట్ వార్ కొనసాగుతోంది.

# కొత్త వేరియంట్ కలకలం..

సీక్వెన్సింగ్ కన్సోర్టియమ్(ఐఎన్ఎస్ఏసీవోజీ), సార్స్ సీవోవీ2 వైరస్‌కు చెందిన బులిటెన్‌ను విడుదల చేసింది.. అయితే, భారత్‌లో నమోదైన తొలి ఎక్స్ఈ వేరియంట్ కేసు ఎక్కడ వెలుగు చూసింది అనేదానిపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. ఇక, గత వారంతో పోలిస్తే, 12 రాష్ట్రాల్లో కరోనా కేసుల పెరుగుదల కనిపిస్తుండగా.. 19 రాష్ట్రాల్లో మాత్రం కేసులు తగ్గాయి.. మరోవైపు, అనుమానిత రీకాంబినెంట్ స్వీక్వెన్సింగ్‌కు సంబంధించిన తదుపరి విశ్లేషణలో ఉన్నాయని బులిటెన్‌లో పేర్కొన్నారు.. %దీూ.2.10, దీూ.2.12 , దీూ%.2 సబ్ లీనియేజ్‌లను డిటెక్ట్ చేశామని, అయితే వాటి వ్యాధి తీవ్రత గుర్తించలేదని బులిటెన్‌లో తెలిపారు. అయితే, భారత్‌లో ఇప్పటి వరకు ఎక్స్ఈ క్లస్టర్ నివేదికలు లేవు.. ఏప్రిల్ 18 బులెటిన్‌లో, ఐఎన్ఎస్ఏసీవోజీ దేశంలో ఒక ఎక్స్ఈ వేరియంట్ కేసును ప్రస్తావించింది. కానీ, ఇప్పుడు నిర్ధారణ జరిగింది. ఇక, అప్రమత్తమైన ప్రభుత్వం.. ఇతర దేశాల నుంచి భారతదేశానికి వచ్చే అంతర్జాతీయ ప్రయాణికుల నుండి నమూనాలను సేకరించడం ద్వారా దేశవ్యాప్తంగా ఎస్ఏఆర్ఎస్-%జశీఙ%-2 యొక్క జన్యుపరమైన నిఘాను నివేదిస్తుంది. తాజా, బులెటిన్ ప్రకారం, %×చీూూజూ+% మొత్తం 2,43,957 నమూనాలను పరిశీలించింది.

## అదృశ్యమైన బాలల శవాలు గుర్తింపు

**కరెంట్ షాక్‌తో మృతి చెందినట్లు అనుమానం**

సంగారెడ్డి,మే3:సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రంజాన్ వేళ విషాదకర సంఘటన చోటు చేసుకున్నది. శ్మశాన వాటికలో విద్యుద్ఘాతంతో ఇద్దరు బాలురు మృతి చెందారు. అయితే, ఇద్దరు బాలురు మూడు రోజుల కిందట అదృశ్యమైనట్లు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలురు ఆచూకీ కోసం గాలిస్తున్న క్రమంలోనే ఇద్దరు మృతి చెందారు. మృతులను అబ్దుల్ అజీజ్ (11), ముల్తాని బాబు (16)గా గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దేశవ్యాప్తంగా వేడుకగా రంజాన్

**మొదటిపేజీ తరువాయి..**

పోలీసులు నిఘా పెంచారు. అనుమానాస్పద వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రంజాన్ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, శాంతి భద్రతలు పాటించాలని ఢిల్లీ పోలీసులు కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రంజాన్ పర్వదినం వేడుకలు ఘనంగా జరిగాయి. చార్మినార్, మక్కా మసీదు, మీరాలం ఈద్గాతో పాటు రాష్ట్రంలోని అన్ని మసీదులు, ఈద్గాల్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. సామూహిక ప్రార్థనలతో మసీదులు, ఈద్గాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ముస్లిం సోదరులు ఒకరికొకరు రంజాన్ శుభాంక్షలు చెప్పుకున్నారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు కొనసాగించిన ముస్లిములు సోమవారం సాయంత్రం విరమించారు. కరోనా కారణంగా రెండు సంవత్సరాల నుంచి ముస్లింలు ఇంటి వద్దనే రంజాన్ వేడుకలు జరుపుకొన్నారు. ప్రస్తుతం కరోనా తగ్గుముఖం పట్టడంతో ఘనంగా ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట ఈద్గా వద్ద నిర్వహించిన రంజాన్ వేడుకల్లో మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ పాల్గొన్నారు. రంజాన్ పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలు సంతోషంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. పేద ముస్లిం ఆడపిల్లల వివాహాల కోసం షాదీముబారక్ పథకం తెచ్చామన్నారు. పేద ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను స్థాపించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా గౌరవిస్తుందని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని గద్ద బొమ్మ వద్ద ఈద్గాలో జరిగిన రంజాన్ వేడుకల్లో మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో అలయ్ బలయ్ తీసుకొని మంత్రి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నేత ఫారుక్ హుస్సేన్ మాట్లాడుతూ.. రంజాన్, బక్రీద్ పండుగను సిద్దిపేటలో మంత్రి హరీష్ రావు సహకారంతో సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మత సామరస్యాన్ని కాపాడుతున్నారన్నారు. తెలంగాణలో అన్ని పండగలను కలిసిమెలిసి జరుపుకుంటున్నా మన్నారు. సిద్దిపేటలో ముస్లింల కోసం 3కోట్లతో హజ్ హౌజ్ నిర్మించామని



ఫారుక్ హుస్సేన్ తెలిపారు. మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం రంజాన్ సందర్భంగా సనత్ నగర్‌లోని వెల్ఫేర్ గ్రౌండ్‌లో ముస్లిం సోదరులు నిర్వహించిన సామూహిక ప్రార్థనలలో మంత్రి పాల్గొన్నారు. అదేవిధంగా రాంగోపాల్ పేట డివిజన్‌లోని నల్లగుట్టలో మసీదులో ప్రార్థనలు చేసిన అనంతరం మంత్రి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ లు అత్తిలి అరుణ గౌడ్, కిరణ్మయి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులు నెల రోజులు ఎంతో నిష్ఠతో ఉపవాసం పాటిస్తారన్నారు. వారు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఎప్పటి నుండో వస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అన్ని పండుగలను ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా పేద ముస్లింలకు రంజాన్ సందర్భంగా దుస్తులను పంపిణీ చేయడమే కాకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలనేది తమ ప్రభుత్వం ఆలోచన అని మంత్రి శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

# రాహుల్ పబ్‌కు వెళ్లారన్న ప్రచారం దుర్మార్గం

## ఫంక్షన్‌కు వెళ్లినా ఇలాంటి ప్రచారాలేనా!

## రాహుల్ రాకతో అధికార టీఆర్ఎస్‌లో వణుకు

## టీఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ జగ్గారెడ్డి

హైదరాబాద్,మే3 : కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పబ్‌కు వెళ్లారని జరుగుతున్న ప్రచారంపై ఆ పార్టీకి చెందిన తెలంగాణ ఎమ్మెల్యే జగ్గారెడ్డి స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... ఫంక్షన్‌కు వెళ్ళిన చోట ఏముందో రాహుల్ గాంధీకి ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. అక్కడ జరిగేదానికి రాహుల్ గాంధీకి ఏం సంబంధం అని అన్నారు. బీజేపీ, టీఆర్ఎస్ నేతలు చిల్లరగాళ్లుగా వ్యవహరి స్తున్నారని మండిపడ్డారు. రాహుల్ ఫంక్షన్‌కు వెళ్ళిన



వీడియోలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. పెళ్లికి వెళ్లిన వీడియోని చూపిస్తూ రాజకీయం చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిల్లర రాజకీయాలు మానాలని అన్నారు. మీ పార్టీల నేతలు రాత్రి పూట ఎక్కడికి వెళుతున్నారో బయట పెట్టమంటారా? అంటూ జగ్గారెడ్డి హెచ్చరించారు. ఈ నెల 6న జరిగే రైతు సంఘర్షణ సభకు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. వరంగల్ సభలో రైతు సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చేసే అభివృద్ధి పథకాలపై రాహుల్ గాంధీ మాట్లాడుతారన్నారు. రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బంది లపై ప్రభుత్వాన్ని రాహుల్ నిలదిస్తారని అన్నారు. ధరణి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. అసైన్డ్ భూములను రైతుల దగ్గర నుండి ప్రభుత్వం లాక్కుందని ఆరోపించారు. స్వతంత్ర సమరయోధులు, ఎక్స్ సర్వీస్ మెన్‌లకు ఇచ్చిన భూములను కూడా రాష్ట్ర ప్రభుత్వం లాక్కుంటోందన్నారు. నెహ్రూ కాలం నుండి కాంగ్రెస్ పార్టీ రైతులకు పెద్దపీట వేస్తూ వస్తోందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ దేశానికి ఏం చేసిందనేవారు చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని హితవుపలికారు. ఉచిత విద్యుత్ పథకం ప్రవేశపెట్టినదే కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకొచ్చారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. ఒకేసారి లక్ష రూపాయల రుణమాఫీ అని ఎన్నికల హామీ ఇచ్చి నేటికి రుణమాఫీ చేయని దద్దమ్మ ప్రభుత్వం టీఆర్ఎస్ అని విరుచుకుపడ్డారు. టీఆర్ఎస్ పాలన మొత్తం గ్రాఫిక్స్ మయమన్నారు. అభివృద్ధి తక్కువ, ప్రచారం ఎక్కువ చేసుకునే ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వ మని మండిపడ్డారు. రైతులకు న్యాయం జరగాలంటే కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని జగ్గారెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ నోరు తెరిస్తే ఫ్రీ కరెంట్, రైతు సంక్షేమం అంటూ డబ్బా కొట్టుకుంటున్నారని... అసలు కేసీఆర్ వచ్చాకే కరెంట్ పుట్టినట్లు, రైతులు వ్యవసాయం చేసినట్లు టీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఉచిత విద్యుత్ ప్రారంభించిందే కాంగ్రెస్ అని పేర్కొన్న ఆయన... రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని కొనియాడారు. రాష్ట్రంలో రాహుల్ పర్యటనను అడ్డుకోవడానికి కేసీఆర్ అడ్డంకులు సృష్టిస్తున్నారని, ఎవరెన్ని కుట్రలు పన్నినా రాహుల్ ఓయూ పర్యటన, వరంగల్ సభను విజయవంతంగా నిర్వహించి తీరుతామని స్పష్టం చేశారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిని అవసరం ఉందని చెప్పారు.

# ఉపాధి నిధులు ఇవ్వాల్సింది ఎవరు?

## బండి సంజయ్ జూటా మాటలు ఎందుకు?

## మండిపడ్డ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

వరంగల్,మే3: మూడు నెలలుగా ఉపాధి హామీ కూలీలకు డబ్బులు రావడం లేదన్నది ఎంత నిజమో..వాటిని ఇవ్వాల్సిన కేందరం ఇవ్వక పోడం కూడా అంతే నిజమని, దీనికి బిజెపిదే బాధ్యతని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్ జూటా మనిషి అని... బీజేపీ జూటా పార్టీ అని వ్యాఖ్యలు చేశారు. మూడు నెలలుగా ఉపాధి హామీ కూలీలకు డబ్బులు రావడం లేదన్నది నిజమే... కానీ ఆ డబ్బులు ఇచ్చేదెవరో చెప్పలని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇవ్వడం లేదని తెలిపారు. నేరుగా ఉపాధి కూలీల డబ్బులు వారి ఖాతాల్లో నేరుగా పడతాయని... రాష్ట్ర ప్రభుత్వం ఎలా ఆపుతుందని నిలదీశారు. ఉపాధి హామీ పనుల నిధులపై చర్చకు సిద్ధమా..? అని మంత్రి సవాల్ విసిరారు. బండి సంజయ్‌వి అబద్ధపు మాటలన్నారు. బండి సంజయ్ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంపై బండి సంజయ్‌కు అవగాహన లేదన్నారు. ఏ రాష్ట్రంలో అమలు జరగని విధంగా తెలంగాణలో ఉపాధి హామీ పనులు అమలు జరుగుతున్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. ఇదిలావుంటే హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెట్టి మత విద్వేషాలను రెచ్చగొట్టడం బీజేపీ ప్రధాన లక్ష్యమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తొర్రూరు పట్టణంలో మంత్రి రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి మసీదులో ప్రార్థనలు చేశారు. అనంతరం దుబ్బ తండాలో దుర్గమ్మ గుడికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ అధికార దాహంతో ప్రజలను మతాల పేరుతో విడదీసి చిచ్చుపెట్టి పరిపాలన సాగిస్తోందన్నారు.
దేశంలో దశాబ్దాలుగా కలిసిన ఉన్న విధంగానే హిందూ, ముస్లింలము అన్నదమ్ముల్లా కలిసి ఉందామని మంత్రి అన్నారు. మసీదు అభివృద్ధి కోసం 10 లక్షల రూపాయలతో పలు కార్యక్రమాలను చేపడతామని మంత్రి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముస్లిం సోదరులు, తండావాసులు,తదితరులు పాల్గొన్నారు.

### నిరుద్యోగులకు వెంటనే ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

### అధికారులను ఆదేశించిన మంత్రి హరీష్ రావు

సిద్దిపేట,మే3: సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లోని నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునే ఆదాయ, నివాసం, కుల ధృవీకరణ పత్రాలను 24 గంటల్లోనే ఇవ్వాలనని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట, సంగారెడ్డి జిల్లా కలెక్టర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో ఉన్న నిరుద్యోగులు ఆదాయ, కుల , నివాస ధృవ పత్రాలు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుంటే ఆలస్యం అవడంతో పై చదువులకు, ఉద్యోగాల దరఖాస్తులకు ఇబ్బందులు కలుగుతుందని నా దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే సంబంధిత పత్రాలు చేతికి అందాలని అధికారులను ఆదేశించారు. వారి సమయం వృథా కాకుండా ఏ రోజుకు ఆ రోజు పత్రాలు వచ్చే విధంగా చూడాలన్నారు. మీ సేవ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా మీ సేవ కేంద్రాలను అందుబాటులో తేవాలని సూచించారు. ఉద్యోగం కోసం అప్లై చేసే వారికి అన్నివిధాలా బాసటగా నిలవాలని చెప్పారు. ఇందుకు ఆర్డీవోలు, తహసీల్దార్లు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి. మిల్లర్స్ తో సమన్వయం చేస్తూ రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి అన్నారు. గన్నీ బ్యాగ్స్ డ్యామేజ్ లేకుండా ఇవ్వాలని తూకపు యంత్రాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడవకుండా టార్పలిన్ కవర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు అన్ని కొనుగోలు కేంద్రాలు సందర్శించి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ధరణి పోర్టల్‌లో కొత్తగా వచ్చిన సవరణలను కూడా రైతులకు అందుబాటులో ఉంచాలని మంత్రి సూచించారు.

# కేఏ పాల్ గృహ నిర్బంధం



ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌ను పోలీసులు హౌస్‌అరెస్టు చేశారు. తెలంగాణ డీజీపీని కలిసేందుకు వెళ్లేందుకు యత్నించిన ఆయన్ని పోలీసులు అడ్డుకున్నారు.
ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకు అనుమతి లేదని కేఏ పాల్‌కు పోలీసులు సూచించారు. హౌస్ అరెస్టు చేశామని... బయట కాలుపెట్టేందుకు వీల్లేదని స్పష్టం చేశారు. ఉదయం నుంచి కేఏపాల్‌ను పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు.
రైతులను పరామర్శించేందుకు వెళ్తున్న తనపై టీఆర్ఎస్ లీడర్లు దాడి చేశారని.. దీనిపై తెలంగాణ డీజీపీ మహేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తామన్నారు కేఏ పాల్. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు హైదరాబాద్‌లోని ఆయన ఇంటిని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఏకేపాల్ బయటకు రాకుండా నిర్బంధించారు. పర్యటనకు, బయటకు వెళ్లేందుకు అనుమతి లేదని ఆయనకు సమాచారం ఇచ్చారు. తనపై దాడి జరిగిందని.. ఆ విషయంపై డీజీపీకి ఫిర్యాదు చేస్తానని చెప్పినా పోలీసులు అనుమతి ఇవ్వలేదు.
రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతులను పరామర్శించేందుకు వెళుతుండగా పాల్‌పై టీఆర్ఎస్ లీడర్ దాడి చేశారు. సిద్దిపేట జిల్లా జక్కపూర్ గ్రామంలో ఈ దుర్ఘటన జరిగింది. పర్యటనపై పోలీసులతో మాట్లాడుతున్న టైంలో అనిల్ అనే వ్యక్తి దాడి చేశారు. ఇది తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపింది. ఆయన మద్దతుదారులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాల్ కూడా ప్రభుత్వం తీరును తప్పుపట్టారు. బాధితులను పరామర్శిస్తుంటే ఎందుకు అడ్డుకుంటోందని ప్రశ్నించారు. తనను అడ్డుకున్న పోలీసులపై కూడా రుసరుసలాడారు పాల్. వీటన్నింటిపైనే డీజీపీకి ఫిర్యాదు చేయడానికి వెళ్లేందుకు సిద్ధమైన పాల్‌ను హౌస్ అరెస్టు చేశారు పోలీసులు.జ
హౌస్ అరెస్టుపై పాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను కావలనే బయటకు రానివ్వడం లేదమని మండిపడ్డారు. తాను ప్రజల్లోకి వెళ్తే నిజాలు తెలిసిపోతాయని దాడులు చేయిస్తున్నారు... పోలీసులతో గృహనిర్బంధం చేశారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు 20 సీట్లకు మించి రావన్నారు. అందుకే ప్రశాంత్ కిషోర్‌ను పెట్టుకున్నారని విమర్శించారు. ఆయనతో షార్టీ కూడా కేసీఆర్ పెట్టించారని ఆరోపించారు.

# చంపావత్ నుంచి ఉత్తరాఖండ్ సీఎం పోటీ

## నేడు విడుదల కానున్న ఉప ఎన్నికల నోటిఫికేషన్

న్యూఢిల్లీ,మే3: ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి.. చంపావత్ నియోజకవర్గంలో పోటీ చేయనున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాలోని ఖతిమా స్థానం నుంచి పుష్కర్ సింగ్ ఓడిపోయారు. ముఖ్యమంత్రి పదవిని నిలబెట్టుకోవాలంటే ఆయన అసెంబ్లీకి ఎన్నిక కావాలి. ఈ నేపథ్యంలో చంపావత్ బీజేపీ ఎమ్మెల్యే కైలాష్ గెహ్టోడి గత నెలలో రాజీనామా చేశారు. దీంతో ఇక్కడ జరిగే ఉప ఎన్నికల్లో ఆయన పోటీ చేయనున్నారు. ఇకపోతే ఒడిశా, కేరళ, ఉత్తరాఖండ్‌లలో ఒక్కో అసెంబ్లీ స్థానానికి మే 31న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. జూన్ 3న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఈసీ ప్రకటనతో సంబంధిత నియోజకవర్గాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఉప ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ బుధవారం విడుదల చేయనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఒడిశాలోని బ్రజ్‌రాజ్‌నగర్, కేరళలోని త్రిక్కక్కర, ఉత్తరాఖండ్‌లోని చంపావత్ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు జరగనున్నాయి.

# ఉస్మానియాలో శాంతికి భంగం కలిగిస్తున్నారు

## మానవహక్కుల కమిషన్‌లో న్యాయవాది ఫిర్యాదు

## ఓయూలో మరోమారు ఉద్రిక్తత

## రాహుల్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన టీఆర్ఎస్వీ

హైదరాబాద్,మే3: రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మీద జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు హైకోర్టు న్యాయవాది రామారావు ఫిర్యాదు చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థుల మధ్య ఘర్షణలు ప్రేరేపించే విధంగా శాంతి భద్రతల పరిరక్షణ ,వివిధ అంశాలపై ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ర్యాదు దర్యాప్తు చేయనుంది. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల మధ్య ఘర్షణ ప్రేరేపించడంతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా వ్యవహరిస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఫిర్యాదును స్వీకరించిన జాతీయ మానవ హక్కుల విచారణ జరపనుంది.మే 7న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు రానున్నారు. ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో సభ నిర్వహించు కునేందుకు వీసీని అనుమతి కోరగా.. ఆయన నిరాకరించారు. కాంగ్రెస్ వ్యతిరేక విద్యార్థి సంఘాలు రాహుల్ రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం మాత్రం రాహుల్ సభకు అనుమతించాల్సిందేనని పట్టుబడుతోంది. ఈ క్రమంలో ఓయూలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఉస్మానియా యూనివర్శిటీలో మరోసారి ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పర్యటనను వ్యతిరేకిస్తూ టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు... పలువురు విద్యార్థులను అరెస్ట్ చేశారు. ఓయూలో రాహుల్ గాంధీ అడుగుపెడితే అడ్డుకుంటామని స్పష్టం చేశారు. తెలంగాణ అమర వీరుల కుటుంబాలను పరామర్శించిన తర్వాతనే ఓయూలో రాహుల్ గాంధీ అడుగుపెట్టాలని టీఆర్ఎస్వీ నేతలు డిమాండ్ చేశారు.



బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న జనగామ నియోజకవర్గ ఇంచార్జి జేరుపోతుల కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు తుర్కపల్లి కుమార్, జనగామ పట్టణ నాయకులు రోడ్డ సుధాకర్, రోడ్డ శంకర్.



జగిత్యాల పట్టణము లోని టిఆర్ నగర్ మజీద్ వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్. వెంట స్థానిక కౌన్సిలర్ చాంద్ పాషా, మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.




జనగామ అమ్మ ఫౌండేషన్ టీం సభ్యుడు తాడూరి సంతోష్ రాజు, దుర్గా కళ్యాణి పెళ్లి రోజు సందర్భంగా జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం, అరటి పండ్లు పంపిణీ పంపిణీ చేశారు. పాల్గొన్న వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ఫౌండేషన్ టీం సభ్యులు కొయ్యడ రవి, మద్దెల కార్తీక్, బింగి నర్సింహులు, గౌడిశాల శివరామకృష్ణ, గట్టు శ్రీనివాస్ తదితరులు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు కోరుట్ల ఎమ్మెల్యే

**మెట్ పల్లి మే 03 (ప్రజామంటలు):** మెట్‌పల్లి పట్టణ వెంకట్రావుపేట్ దర్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కోరుట్ల నియోజకవర్గ



ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మున్సిపల్ చైర్మన్ రానవేణి సుజాత సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో డి.ఎస్..రవీందర్, సి ఐ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు. ఎఎంసి వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, ఎస్సై సుధాకర్, కౌన్సిలర్స్ మర్రి సహదేవ్, మన్నె ఖాన్, బంగారు కాళ్ళ కిషోర్, అంగడి పురుషోత్తం, యామ రాజయ్య, జాకీర్, షాకీర్, జియా, కొమ్మిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జావేద్, పిప్పిర రాజేష్, సంజీవ్, ఒజ్జల శ్రీనివాస్ తదితర నాయకులు అధికారులు పాల్గొన్నారు.



కోరుట్ల పట్టణంలో రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు శభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు. పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుపాకుల భాజన్న, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుల కృష్ణా ప్రసాద్, రసూల్, బన్న రాజేశం, పట్టణ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీలు ఎంభేరి సత్య నారాయణ, చిట్మెల రంజిత్ గుప్తా, జాగిలం భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మ్యాదరి లక్ష్మణ్, వాసం అజయ్ తదితరులు

## లంబాడిపల్లెలో చిరుతల రామాయణం

**మే 04 నుండి మే 06 వరకు ప్రదర్శింపబడును**

**చిగురుమామిడి మే 03 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండలంలోని లంబాడిపల్లె గ్రామ కళాకారులచే చిరుతల రామాయణం నాటక ప్రదర్శన మే 04 నుండి మే 06 వరకు మూడు రోజులు కలదు. రాత్రి ఎనిమిది గంటల నుండి





కలదు. 04 తేదీ బుధవారం సీతారామ కళ్యాణం. రాముదు అరణ్య వాసం. 05 తేదీన వాలి వధ, లంక దహనం, రావణాసురుని వధ తదితర ఘట్టలు ప్రదర్శింపబడును. మే 06 న శ్రీరాముని పట్టాభిషేకము కలదు. కావున ఈ కార్యక్రమానికి వివిధ గ్రామ కళాకారులు పాల్గొన్ని సీతారాముల కృపకు పాత్రులు. కాగలరని అంజనేయ లీల వీన్యసాలు చూసి తరించి, ప్రాచీన కళలను అదరించాలని, ప్రాచీన కళలను వెలుగులోకి తీసుకురావాలని, ప్రాచీన కళలను కాపాడాలని జిల్లా సహయ కార్యదర్శి చందబోయిన పర్శరాములు కోరారు.

## హుస్నాబాద్‌లో భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**హుస్నాబాద్ మే 03 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో రంజాన్ పండుగను ముస్లిం సహోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ



సందర్భంగా ముస్లిం సహోదరులు స్థానిక ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం సహోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవడానికి గత ఎనిమిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంగా జమున తహాజిబ్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేస్తోందని టిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్వర్ అన్నారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు, మంత్రి హరీష్ రావు కు, స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు ధన్యవాదాలు తెలుపుతూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అట్టడుగున ఉన్న ముస్లిం మైనారిటీలకు ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో మైనారిటీ పాఠశాలలు, పేద ముస్లిం కుటుంబాలకు ఇఫ్తార్ తోఫా, ఇమామ్ లకు జీతాలు, షాదీ ముబారక్ లాంటి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ తోడ్పాటు మరువలేనిదని మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఎం.డి. ఆయుబ్ అన్నారు. అదేవిధంగా పట్టణంలోని కబ్రుస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి 30 లక్షల రూపాయలు, అడుగాగనే నియోజకవర్గంలో షాది ఖాన కోసం ఒక ఎకరం స్థలం కేటాయించి దానికి 46 లక్షల రూపాయలను మంజూరు చేయించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేసిన మున్సిపల్ పాలక వర్గానికి, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్లు లక్ష్మణ్ నాయక్, భాగ్యరెడ్డి, బొల్లి శ్రీనివాస్, బొజ్జా హరీష్, బోజు రవీందర్, కో ఆప్షన్ సభ్యులు శంకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సారయ్య, ఇంతియాజ్, జమీర్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## నుస్తులాపూర్ గ్రామంలో భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్ రంజాన్ వేడుకలు

**తిమ్మాపూర్ మే 03 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో మేజర్ గ్రామమైన నుస్తులాపూర్ గ్రామ మక్కా మస్జీద్ లో ఈదుల్ ఫితర్ రంజాన్







పండుగను ముస్లింలు మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మస్జీద్ లో మత గురువు హాఫీజ్ అలీజోహార్ ఖురాన్ బోధనలు వివరించి ఖుత్బా ను చదివారు. అనంతరం ఆరు ఎక్కువ తక్బీర్లతో రెండు రకాతుల ఈదుల్ ఫితర్ వాజీబ్ నమాజ్ ను ఆచరించారు. దుఆ కార్యక్రమంతో ఈద్ నమాజ్ ముగిసింది. అనంతరం పిల్లలు, పెద్దలు ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా మస్జీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ షౌకత్ మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకొని కమిటీలో మార్పులు చేసారని. ఉపాధ్యక్షులు యూసుఫ్ జానీ ని తొలగించి కొత్తగా మహమ్మద్ నిసార్ మరియు మరొక జాయింట్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అజామ్ ను నియమించామన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్ మాటాడుతూ.... మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ ఈదుల్ ఫితర్ అని, కులమత వివక్ష లేకుండా మానవులంతా ఒక్కటే అని ఖురాన్ చెప్తుందన్నారు. గ్రామానికి ఒక స్మశానవాటిక నిర్మించి ఇచ్చినట్టు ముస్లిం మైనారిటీలకు ఉన్న ఖబరిస్తాన్ కు ప్రహరీ గోడను నిర్మించాలని , పండుగలు వస్తే నమాజ్ చేసుకోవడానికి కనీసం ఈద్గా కూడా లేదని 60 సంవత్సరాల పురాతన మస్జిద్ ను శుభ్రపరుచుకొని నమాజ్ చేసుకున్నామన్నారు. కావున స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మరియు పార్టీ మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ రావుల రమేష్ గారు దీనిపై దృష్టి సారించి ఖబరిస్తాన్ ప్రహరీ మరియు ఈద్గా నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి వెంటనే నిర్మాణాలు చేపట్టాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మక్కా మస్జీద్ కమిటీ సభ్యులు, మైనారిటీ మండల కోఆప్షన్ సయ్యద్ తాజోద్దీన్, గ్రామ ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శించిన కె. గోపాల్ రెడ్డి

**మల్యాల మే 03 (ప్రజామంటలు):** మల్యాల మండల తాటిపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి మంగళవారం మండల నాయకులతో కలిసి సందర్శిం



చారు. అనంతరం రైతులుతో మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు కొనుగోలు ప్రారంభించకె పోవడంతో రైతులు మండే ఎండలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే పిఏసిఎస్ కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తప్ప తాలు పేరుతో రైతుల్ని ఇబ్బంది చేయవద్దని ప్రభుత్వానికి సూచించారు.జిల్లాలో వరి పంట వేయని రైతులుకి 10.000 రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.తప్ప తాలు పేరుతో ధాన్యం కోత విధించినట్లైతే మిల్లులని సీజ్ చేస్తామని, మంత్రి గంగుల కమలాకర్ చెప్పిన మాటలు గుర్తు చేశారు. కోత లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తే ప్రభుత్వానికి పాలాభిషేకం మేమె చేస్తామని, ఒక వేళ, మంత్రి ఉత్త మాటలు చెప్పినట్టి ఐతే ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తామని ఈ సందర్భంగా రైతుల తరపున ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు నెరేళ్ల శ్రవణ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, కార్యదర్శులు, తడగొండ రాజు, నక్క అనిల్, సభ్యులు రాజేందర్ రెడ్డి, బీజేపీ ప్రధాన కార్యదర్శి, నులుగొండ సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, ఓబీసీ ఉపాధ్యక్షుడు వెంకట్ స్వామి యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజశేఖర్, అధికార ప్రతినిధి రాచర్ల నరేశ్, ఓబీసీ అధ్యక్షుడు గుండేటి గంగారాం, గునుకొండ తిరుపతి, కొత్త పల్లి సంతోష్, నాగరాజు, జలందర్, గంగ స్వామి, సత్యం, రమేష్, హరీశ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తనిఖీల పేరుతో ఎఫ్‌సిఐ రైతులను, మిల్లర్లను ఇబ్బంది పెట్టొద్దు

**మంత్రి గంగుల కమలాకర్**

**ఆసిఫ్ నగర్, మే 03( ప్రజామంటలు):** దేశంలోని ఏ రాష్ట్రంలో తెలంగాణ మాదిరి పంటలు పండటం లేదని, కరెంటు, నీళ్లు, మౌళిక వసతులు లేవని, ఇవన్నీ సమకూర్చే గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ లాంటివారు అక్కడ లేరనే అక్కసుతో కండ్లమంటతో మన రాష్ట్రానికి దృష్టికి తెస్తే తక్షణం పంపిస్తామన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపల్లి మండలం బద్దిపల్లి, ఆసిఫ్ నగర్ , నాగుల మల్యాల లో డిసిఎమ్మెస్, ఐకే.పి, పి.ఎ.ఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడాతూ కేంద్రం మోకాలడ్డిన పరిస్థితుల్లోనూ ఆర్థిక భారాన్ని భరించి ధాన్యం కొనుగోలు చేస్తున్న విషయం విధితమే. అయితే రాష్ట్రంలో కొంటున్న ధాన్యాన్ని





చెందని పార్టీలు పస లేని ఆరోపణలు చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. వరిదాన్యం కొనుగోలు కేంద్రాలు సజావుగా నడుస్తున్నాయని రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్కరైతు ఇబ్బందులు పడుతున్నామనే పిర్యాదులు రాకపోవడమే దీనికి నిదర్శనమన్నారు. రైతు కోతలు చేసి కొనుగోలు కేంద్రానికి ఫెయిర్ ఆవరేజ్ క్వాలిటీతో తీసుకురావాలని ఒక్క కిలో కూడా తరుగు పెట్టమన్నారు. గన్నీల లభ్యతపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని మంత్రి గంగుల తిప్పికొట్టారు, ఈ యాసంగిలో అవసరమైన గన్నీబ్యాగులు 15 కోట్లుగా అంచనా వేసామని ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించే నాటికే మన వద్ద మొత్తం 1 కోటి 62 లక్షల 70 వేల 611 గన్నీ బ్యాగులున్నాయని, మే 1 నాటికి 4కోట్లు సేకరిస్తామని చెప్పామని కానీ నిన్నటి వరకూ 7 కోట్ల 67 లక్షల గన్నీ బ్యాగులను సిద్దం చేసుకున్నాం. గన్నీ బ్యాగుల కొరత లేనే లేదన్నారు. ఎక్కడ తక్కువ ఉన్నా మా వెంటవెంటనే రైస్ మిల్లులకు చేర్చి ఓపిఎంఎస్లో గుర్తించాలని అప్పుడే రైతులకు త్వరితంగా నిధుల్ని బదిలీ చేసే అవకాశం ఉంటుందని కానీ ఇదే సమయంలో ఎఫ్.సి.ఐ. పిజికల్ వెరిఫికేషన్ ప్రక్రియ చేపడుతుందని తద్వారా రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించే ప్రక్రియ నిలిపివేయాల్సి వస్తుందని పీవీకి ఇది సరైన సమయం కానందున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ తీసుకొని రైతులకు సత్వర సేవలు అందేలా చూడాల్సిన బాధ్యతలు తీసుకోవాలన్నారు మంత్రి గంగుల. సరైన సమయంలో పీవీ చేయడమే కాకుండా ఎలాంటి అక్రమాలు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. కరీంనగర్ జిల్లాలో కొనుగోలు వివరాల్ని వెల్లడించారు మంత్రి గంగుల. 249 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామని 1373 మంది రైతుల నుండి 8600 మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



రంజాన్ పండగ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని సాలెనగర్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం కోఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య, చేవూరి నరసింహాచారి, ఎస్ కె హైమద్, ఎం డి వాజిద్ ఖాన్, మహాబబుఖాన్, ఎండి. యూసుఫ్, ఎం.డి. గౌస్, ఎం డి. ఖాదర్



కరీంనగర్ పట్టణం సాలేహునగర్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎండి చాంద్, సయ్యద్ షేహేన్షా, ఎండి నదీ, సర్వర్, బాలబద్రి శంకర్, అస్థపురం రమేష్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, బాబుల్ వర్మ, సత్యనారాయణ రెడ్డి, కుర్ర పోచయ్య, ముక్క భాస్కర్, సలీం, తమ్మడి ఎజ్రా




మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు జగిత్యాల పట్టణములో వీర శైవ సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి బసవేశ్వరుని సేవలను కొనియాడారు. మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, దుర్గయ్య, గాజుల రాజేందర్, బండ శంకర్, కచ్చు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగి నుంచి రికవరీ తగదు : సుప్రీం కోర్టు

**జగిత్యాల మే 03 (ప్రజామంటలు):** ప్రభుత్వ ఉద్యోగికి ఆదనంగా చెల్లించిన సొమ్మును రిటైర్ అయిన తరువాత ఆయన నుంచి తిరిగి వసూలు చేయవద్దని సుప్రీం కోర్టు సోమవారం తీర్పునిచ్చిందనీ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు. ఆ తీర్పు విషయాలను వివరించారు. కేరళ కు చెందిన థామస్ డేనియల్ విద్యాశాఖలో పని చేశారు. ఒక నిబంధనను తప్పుగా అన్వయించి 1989–1991 మధ్య ఆ ఉద్యోగికి ఆ ఇంక్రిమెంట్ ఇచ్చారు. 1999 లో ఆయన రిటైర్డ్ అయ్యారు. అదనపు చెల్లింపులు జరిగినట్లు ఆడిట్ అధికారులు గుర్తించడంతో పదేళ్ల అనంతరం రికవరీ కి ఆదేశాలు ఇచ్చారు. దీనిపై ఆయన సుప్రీం కోర్టుకు వెళ్లగా రిటైర్డ్ ఉద్యోగి నుంచి రికవరీలు తగదని ఈ మేరకు సుప్రీం కోర్టు తీర్పునిచ్చిందని హరి అశోక్ కుమార్ ఉద్యోగుల, పెన్షనర్స్ సమాచారం కోసం

## రంజాన్ విందులో పాల్గొన్న మంత్రి తలసాని

**సికింద్రాబాద్ మే 03 (ప్రజామంటలు):** రంజాన్ పర్వదిన సందర్భంగా మంగళవారం సనత్ నగర్ నియోజకవర్గంలో పరిధిలోని బన్సీలాల్ పేట డివిజన్ బోయిగూడ ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన రంజాన్ విందులో మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్



పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లిం సోదరులకు మంత్రి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపి, అలాయ్ బలాయ్ తీసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి, మైనార్టీ నాయకులు అబ్బాస్, రుక్మొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## తథాగత్ సిద్దార్థ గౌతమబుద్ధుని కరపత్రాలు పోస్టర్ విడుదల


**మల్లాపూర్ మే 03 (ప్రజామంటలు):** విశ్వమానవ ప్రేమికుడు, సకల జీవరాశి ప్రేమికుడు తథాగత్ సిద్దార్థ గౌతమ బుద్ధుని జయంతి సభకు సంబందించిన పోస్టర్స్ మరియు కరపత్రాలు జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘాల ఆద్వర్యంలో పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రాజేష్ రక్షక్



మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి బంసెఫ్ జాతీయ అధ్యక్షులు వామన మెశ్రం హారాజవుతారు అని అన్నారు. బీవీఎం రాష్ట్ర అధ్యక్షులు బట్టు శ్రీధర్ మాట్లాడుతూ విశ్వమానవ ప్రేమికుడు, సకల జీవరాశి ప్రేమికుడు తథాగత సిద్దార్థ గౌతమ బుద్ధుని యొక్క 2566 వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని అన్నారు అలాగే ఆయన మాట్లాడుతూ బాధనకుర్తి గ్రామ విశిష్టతను పరిచయం చేయడంలో అటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు. బీవీఎం జిల్లా అధ్యక్షులు రాహుల్, మరియు మల్లాపూర్ మండలం అంబేద్కర్ సంఘాల సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి లక్ష్మణ్, బోడ ప్రశాంత్, సిద్ద బాలరాజు బెగారి రాజేశ్వర్, దళిత రాజు, ఉయ్యాల లక్ష్మణ్,సంద సంతోష్, సిఎచ్ నర్సయ్య, బద్దినపల్లి లక్ష్మణ్, పుట్టి ప్రశాంత్, ఆకుల శరత్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడి మద్యం అమ్మకాలతోనే అకృత్యాలు

విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలి. ప్రభుత్వంలో ఉన్న వారు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలి. అలా కాకుండా ఏదిపడితే అది విమర్శలు చేయడం సరికాదు. అత్యాచార ఘటనలపై సహజంగానే విపక్షాలు విమర్శలు సంధిస్తాయి. ఎందుకంటే వారికి ఉన్న వాయిస్ అది. అత్యాచారం చేసేవాడికి ప్రభుత్వం ఏది ఉందన్నది అసవరం లేదు. కన్నూమిన్నూ గానక వాడుచేసేది చేస్తాడు. అయితే ప్రభుత్వాలు కూడా కఠినంగా వ్యవహరిస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావు. కానీ విపక్ష టిడిపి వాళ్ల వల్లనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని.. బాధ్యతాయుతమైన హోంమంత్రి పదవిలో ఉన్న తానేటి వనిత వ్యాఖ్యానించడం సరికాదు. అత్యాచారాలు చేసేవాడికి టిడిపి, వైసిపి అన్నది ఉండదు. కానీ మంత్రిగా అందునా ఓ మహిళగా జాగ్రత్తగా మాట్లాడాల్సిఉంటుంది. రాజకీయ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలి. అధికార పక్షం, విపక్షం అన్న తేడా లేకుండా ఏదిపడితే అది విమర్శలుచేసుకోవడం ద్వారా సమస్యలను పక్కదారి పట్టించరాదు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా జంకుతారు. అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనం గా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగుతున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. విపక్షలు కూడా అధికార పక్షాన్ని విమర్శించడం, రాజకీయ లబ్దికోసం నానాయాగీ చేయడం సరికాదు. ఇలాంటి డ్రామాలు కట్టిపెట్టి సంఘటన జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల ఎపిలో చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యలకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్చనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుం డటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగడుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు.. వరుసగా సామూహిక అత్యాచార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా చోటుచేసుకుంటున్న అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. పరస్పర విమర్శలకు దిగడం సరికాదు. మొన్నటికి మొన్న దుగ్గిరాల మండలం తుమ్మపూడిలో ఒంటరిగా ఉన్న వివాహిత ఇంట్లోకి మద్యం తాగి చొరబడి ఆమెను దారుణంగా హింసించి చంపిన ఘటన మరవక ముందే.. తాజాగా రేపల్లె రైల్వే స్టేషన్‌లో భర్త, పిల్లలతో ఉన్న గర్భిణిపై ముగ్గురు అఘాయిత్యానికి ఒడిగట్టారు. ఆ సమయంలో వారు ముగ్గురూ మద్యం మత్తులోనే ఉన్నారు. ఈ రెండింటిలోనే కాదు.. ఏపీలో జరుగుతున్న అనేక అత్యాచార ఘటనల్లో నిందితులు మద్యం మత్తులో రెచ్చిపోతున్నారు. మద్యం, గంజాయి విచ్చలవిడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం. ఎందుకంటే వారు చేసే అకృత్యాలకు అధికారపార్టీ వారు లైసెన్స్ ఇవ్వలేదు. వారు మద్యం మత్తులో చేసే ఘటనలు కనుక మద్యం అమ్మకాలపై ఆలోచన చేయాలి. ఇలాంటి ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు వేయాలి. మత్తులో ఉన్నవారికి విచక్షణ ఉండదు. తమ చర్యలపై నియంత్రణ ఉండదు. పశువాంఛ బయటపడే క్రమంలో అమానుష చర్యలకు తెగబడుతుంటారు. అలాంటి సందర్భాల్లో బాధితులు ఎవరైనా వారిని ఎదిరించినా, వారి నుంచి తప్పించు కోవటానికి ప్రయత్నించినా మరింత రెచ్చిపోతారు. హింసాత్మక చర్యలకు దిగుతారు. వీటిని మానసిక నిపుణులు కూడా అంగీకరిస్తు న్నారు. మద్యం మత్తులో ఉండే వ్యక్తికి అదే మైకంలో ఉన్న మరో ఇద్దరు, ముగ్గురు తోడైతే వారి పశుత్వా నికి అడ్డూ అదుపు ఉండదు. అలాంటి



సందర్భాల్లో వారికి నిస్సహాయంగా, ఎదురించలేని స్థితిలో మహిళలు ఎవరైనా కనిపిస్తే అఘాయిత్యానికి తెగబడతారు. తాను ఒక్కడినే కాదని.. తనతో పాటు మరి కొందరు ఉన్నారన్న భరోసాతో మరింతగా రెచ్చిపోతారు. తమవల్ల వారికి ఏమవుతుందో అన్న భయం కానీ..తరవాత తామేవుతామో అన్న ఆలోచనకానీ ఆ సమయంలో ఉండదు. మత్తులో ఉన్న వారిలో దూకుడు స్వభావం, విపరీత ధోరణి ఉంటుంది. ఇదే నేరాలకు దారి తీస్తోంది.విపరీత ప్రవర్తన, సమాజంపై ద్వేష భావం ఉండేవారికి మద్యం మత్తు తోడైతే అది తీవ్రమైన నేరాలకు కారణమవుతుంది. వరుస ఘటనల నేపథ్యంలో పాలకులు కూడా కారణాలు ఆరా తీయాలి. అరికట్టే మార్గాలు ఆలోచించాలి. అకృత్యాల కట్టడికి ఏం చేయాలన్నది చర్చించాలి. విపక్షాలు కూడా తమకు మంచివని భావించిన సలహాలను ఇవ్వాలి. ఇలాంటి ఘటనలు మళ్లీమళ్లీ జరక్కుండా ఏం చేస్తే బాగుంటుందో ఆలోచించి కఠిన చర్యలకు దిగాలి. మహిళలపై లైంగిక నేరాలు, అత్యాచారాలకు పాల్పడుతున్న వారిలో మద్యం మత్తులో ఉన్నవారెందరన్నది గణాంకాలు తీయాలి. అలాగే ఎక్కడపడితే అక్కడ మద్యం లభిస్తోంది. దీనికి తోడు గంజాయి లభ్యత కూడా పెరిగింది. చెడు సావాసాలతో మత్తులో మునిగి నేరాలకు పాల్పడుతున్నారు. దీనికంతటకీ నిరుద్యోగం, పనులు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఇవన్నీ అరికట్టేందుకు ఏం చూయాలో ఆలోచించి ముందుకు కదిలితేనే నేరాలను అరికట్టగలం.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

## సాహస బాలిక



వేసవికాలం సెలవులు అయిదారుగురు పిల్లలు చెట్లనీడకు ఆడుతున్నారు. పెద్దలంతా సద్దులు తీసుకొని పనులకు పోయినారు. గుడిసెలలో చిన్న పిల్లలు వికలాంగులుపిల్లలు వృద్ధులు ఉన్నారు. తలుపులు తీసి ఉంటే కుక్కలు పోతాయని గొల్లెం పెట్టి పిల్లలు ఆడుకుంటున్నారు.

"రాధి మీ గుడి దగ్గర మంటలు మంటలు" అని అరుస్తూ వస్తుంది శైలజ. ఆటను వదిలి ఏంది "మా గుడిసె దగ్గర మంటలా" అంటు పరుగుతీసింది. రామ బాణంలా గుడిసె దగ్గరకి చేరింది. వికలాంగుడైన అన్న మల్లేశం ఇంట్లో లోపలే ఉన్నాడు. మంటల్లో కాలి పోతాడేమో అంటూ పిల్లలు అరుస్తున్నారు. అయినా ధైర్యంగా రాధిక తలుపు గొళ్లెం తీసి లొంపలికి పోయింది. పిల్లలంతా వద్దు రాధా!వద్దు రాధా! మంటలను నిన్ను కలుస్తాయి. అంటూ అటూ ఇటూ తిరుగుతున్నారు.

రాధిక ఏడుస్తున్న అన్నన్ను లేపి రెక్క పట్టుకుని నడువు అంటూ ఒక బయటికి గుంజుక వచ్చింది. కొంతమంది పిల్లలు వచ్చి పట్టుకొని నడిపించి దూరంగా తీసుకు పోయినారు.

దూరంగా పనులు చేస్తున్న పెద్దలకు తెలిసి పరుగు పరుగున వచ్చారు. నీళ్లు జల్లి కాపాడినారు. ఇంకా ఏవీ అంటుకోలేదు. ఒక రాధిక వాల్ల గుడిసె సగం కాలిపోయింది.

సర్పంచి లక్ష్మి వచ్చింది. లక్ష్మి ఇంటిని పరిశీలించింది. అంతలో ఆంటీ ఈ రాధిక మంటలలోకి పోయి అన్నను కాపాడింది.ఆ అలాగా మంటలు నిన్ను ఏమి చేయలేదా అంది. రాధిక వైపు చూస్తూ అరే చెయ్యి కాలింది. బట్టలు కొంత కాలినాయి.

డాక్టర్ ను పిలువండి. మీ అన్న ప్రాణాలు ధైర్యంగా కాపాడినావు. సంతోషం అంత ధైర్యం ఎలా వచ్చింది. అంది సర్పంచి. అన్నా చెల్లెలు అనుబంధం. భయం కాలేదా అంది. లేదాంటీ అన్న కాలిపోతాడేమో నని అంటూ ఆగింది. వెరీ గుడ్ అదే అన్నా చెల్లెలు అనుబంధం. నీకు కలెక్టర్ చేతుల మీదుగా మంచి ప్రైజు ఇప్పిస్తా . అంతే కాదు నిన్ను హాస్టల్లో ఉంచి పెద్ద చదువు చదివిస్తా . నేను టీచర్ అయ్యేదాకా చదువుతా నీ కోరిక నెను తీరుస్తాను చదువు తావా.

పట్టుదలే పెట్టుబడి అని సర్పంచి మెచ్చుకున్నది.

పెందోట వెంకటేశ్వర్లు
సిద్దిపేట, 9440524546

# సంగీత సామ్రాజ్య రారాజు త్యాగరాజు

## మే 4- నాదబ్రహ్మ త్యాగయ్య జయంతి

అసంఖ్యాక కీర్తనలకు ప్రాణం పోసి, కర్ణాటక సంగీతంలోని నియమాలను సోదాహరణంగా నిరూపించి, కర్ణాటక సంగీతానికి మూల స్తంభమై, త్రైమూర్త్య వాగ్గేయకారులలో ఒకరై, నాదోపాసన ద్వారా, భగవంతుని తెలుసుకో వచ్చునని నిరూపించి, ఆరాధనీయులు అయినారు... త్యాగయ్య, త్యాగబ్రహ్మగా వినుతికెక్కిన వాగ్గేయ కారుడు కాకర్ల త్యాగరాజు. త్యాగయ్య కీర్తనలు, శ్రీరామునిపై ఆయనకుగల విశేష భక్తిని, వేదాలపై, ఉపనిషత్తులపై ఆయన కున్న జ్ఞానాన్ని తెలియ పరుస్తాయి. ఉపనయనం తరువాత తండ్రిగారి బోధలు, 18వ ఏట రామకృష్ణానంద పరబ్రహ్మం ఉపదేశం చేసిన రామ షడక్షరీ మంత్ర ప్రభావం, తల్లి అలవర్చిన భక్తి సంగీతాలు బాల్యంలోనే బీజాంకురాలై త్యాగ రాజస్వామి వారిలో మూర్తీభవించాయి.

నేటి ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా కంభం మండలం కాకర్ల గ్రామంలో, 1767 లో మే 4న, తెలుగు వైదిక కుటుంబీకులైన కాకర్ల రామబ్రహ్మం, సీతమ్మ పుణ్య దంపతులకు త్యాగరాజు మూడవ సంతానంగా జన్మించారు. అయన జన్మనామం కాకర్ల త్యాగ బ్రహ్మం. ములకనాడు తెలుగు బ్రాహ్మణులు. త్రిలింగ వైదీకులు. అయన పూర్వీకులు ప్రస్తుత ప్రకాశం జిల్లా కంభం మండలంలో కాకర్ల అను గ్రామం నుండి తమిళ దేశానికి వలస వెళ్లారు. తండ్రి తంజావూరు ప్రభువు శరభోజి వద్ద ఉండే వారు. తాత గిరిరాజ కవి. త్యాగ బ్రహ్మం విద్యకోసం, తిరువారూర్ నుండి తిరువయ్యూరు వెళ్లారు. అక్కడ సంస్కృతం, వేద వేదాంగములు ఆమూలాగ్రంగా పఠించి , శొంఠి వెంకట రమణయ్య వద్ద, భక్తిశ్రద్ధలతో సంగీతంలో ప్రావీణ్యం సంపాదించు కున్నారు. తండ్రి పిన్న వయసు నందే స్వర్గ ప్రాప్తి నొందగా, అన్నదమ్ముల మధ్య భాగ పరిష్కారంలో, తమ వంతు వచ్చిన, శ్రీరామ లక్ష్మణ కుల విగ్రహాలను పూజిస్తూ, ,"ఉంఛ" వృత్తి స్వీకరించి, ఇష్ట దైవమైన శ్రీ రాముని పై కృతుల రచనలో అధికభాగం గడిపారు.

త్యాగయ్య 96 కోట్ల శ్రీరామ నామ జపం ఆచరించి భగవద్దర్శనం, ఆశీర్వచనం పొందారని చెబుతారు. 18 ఏళ్ల వయసులో, పార్వతి అనే యువతిని వివాహ మాడారు. పార్వతి చిరు ప్రాయ మరణంతో, ఆమె సోదరి కమలను పరిణయ మాడారు. సీతా లక్ష్మి అనే కూతురు కలిగింది, ఆమె ద్వారా మనమడు కూడా కలిగాడు. కానీ, మనమడు చిన్నతనం లోనే మృతి చెందడంతో, ఆయనకు వారసులు లేకుండా పోయారు. శొంఠి వెంకట రమణయ్య శిష్యరికంలో 13వ ఏటనే "నమో నమో రాఘవా" అనే కీర్తనను "దేశిక తోడి రాగం"లో స్వరపరిచారు. త్యాగరాజు మంచి వైణికులు కూడా. గురువుగారి గృహములో చేసిన కచేరీలో, త్యాగరాజ పంచరత్న కృతులలో ఐదవది అయిన, "ఎందరో మహానుభావులు" కీర్తన స్వరపరచి గానం చేశారు. త్యాగయ్య



గొప్పతనాన్ని గుర్తించిన గురువు, తంజావూరు రాజుకు చెప్పగా, ఆ రాజు ధన, కనక, వస్తు, వాహనాలతో సభకు ఆహ్వానించాడు. కానీ తనకు "నిధి కన్నా రాముని సన్నిధి సేవే సుఖమ"ని భావించి, త్యాగయ్య అన్నింటిని తిరస్కరించారు. సంగీతంలో తన ప్రావీణ్యాన్ని ప్రదర్శించడం కన్నా, భగవదారాధనకు ఒక సాధనంగానే చూశారాయన. తంజావూరు రాజు కానుకల తిరస్కార ఫలితంగా, సోదరుడు జపేశుడు, త్యాగయ్యచే నిత్య పూజలందుకునే, శ్రీరామ పట్టాభిషేకం విగ్రహాలను, కావేరీ నదిలో విసిరి వేయగా, శ్రీరామ వియోగాన్ని భరించలేక... దక్షిణ దేశ యాత్రలు చేసి, ఎన్నో ఆలయాలు, తీర్థ క్షేత్రాలను దర్శించారు. ఈ క్రమంలో అత్యద్భుత కీర్తనలను రచించారు.

"రామేతి మధురం వాచం" అన్నట్లు 96 కోట్ల సార్లు రామ నామాన్ని జపించి, స్వీయానుభవ భావనలే కృతి రూపంలో మలచి గాంధర్వగాన మధురానుభూతిగా లోకానికి అందించారు. భూలోక నారదుడైన త్యాగరాజ స్వామికి, దేవ ఋషి అయిన "నారదుడే" స్వయంగా సంగీతంలోని రహస్యాలను చెప్పి, "స్వరార్ణవము" ఇచ్చినట్లు, ఆ సందర్భంలోనే "సాధించెనే మనసా" అనే పంచ రత్న మాలిక లోని మూడవ కృతి చేసినట్లు ప్రాచుర్యంలో ఉన్నది. నారద అనుగ్రహ ఫలితంగానే అనేక విషయాలు గ్రహించి, 24వేల రచనలు, 800కీర్తనలు గావించాడు. మంత్రోపదేశం తో "స్వరార్ణవం, నారదీయం" అనే రెండు సంగీత రహ స్యార్థ శాస్త్ర గ్రంథ రచనలు గావించారు. త్యాగయ్య కృతులను ప్రాపంచికం, తాత్వికం, కీర్తనం, నిత్యానుష్టానం, అని నాలుగు విధాలుగా గుర్తించారు. చాలావరకు తెలుగులో రచనలు చేసినా, అవి తెలుగు నాట కన్నా, తమిళ నాట ఎక్కువ ప్రాచుర్యం పొందాయి. జగదానంద కారకా అనే కీర్తన శ్రీరాముని 109 నామాలను ఉటంకిస్తుంది.

"జగదానంద కారకా (నాట), దుడుకు గల (గౌళ), సాధించినే (అరభి), ఎందరో మహాను భావులు (శ్రీ), కన కన రుచిరా (వరాళీ,)", అనేవి పంచ రత్న మాలికగా, "త్యాగరాజ ఆరాధనోత్సవాలలో" ప్రారంభం కీర్తనలుగా గానం చేయ బడతాయి. త్యాగరాజ స్వామి పరమపదించిన దినమైన, పుష్య కృష్ణ పక్ష పంచమి నాడు, శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రధానంగా తమిళనాడు లోని తంజావూరు జిల్లా తిరువయ్యూరు లోని, త్యాగయ్య సమాధి ప్రాంగణాన, ఉత్సవాలు ఏటా జరుగుతాయి. త్యాగయ్య 1847 జనవరి 6న తన 79వ ఏట మరణించగా, ఆయన మరణానికి ముందు సన్యాసిగా మారగా, ఆయన భౌతిక కాయాన్ని కావేరీ తీరాన ఖననం చేసి, అక్కడ స్మారక చిహ్నాల నిర్మాణం గావించారు.

ఆయన శిష్యగణం అక్కడే సంస్మరణ కార్యక్రమాలు జరుపగా, 1903 తర్వాత పట్టించుకునే స్థితిలో, ప్రముఖ సంగీత విద్వాంసులైన, ఉమయాల్పురం కృష్ణ భాగవతార్, సుందర భాగవతార్లు తమ గురువు సమాధి దయనీయ స్థితికి చలించి, పునరుద్ధరణ గావించారు. 1905లో త్యాగయ్య వర్ధంతి దినాన తిరువయ్యూరులో, అన్నదానం, సంప్రదాయ పూజలు ఘనంగా నిర్వహించారు. నాటినుండి దేశంలో పలుచోట్ల ఆరాధ నోత్సవాలు నిర్వహిస్తుం డడం ఆనవాయితీగా వస్తున్నది. అలాగే త్యాగయ్య జన్మదినం రోజుని భారతీయ సంగీత దినోత్సవంగా జరుపు కుంటారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# టిఆర్ఎస్ కుతంత్రాలను ఎండగడతాం

## హన్మకొండ వేదికగా కాంగ్రెస్ సమరం పూరిస్తుంది

## కాంగ్రెస్‌లో విభేదాలు తాత్కాలికమే అన్న శ్రీధర్ బాబు

హైదరాబాద్,మే3 : హన్మకొండ వేదికగా 2023 ఎన్నికల పోరాట కార్యాచరణకు కాంగ్రెస్ శ్రీకారం చుడుతోంది. ఈ సభకు ముందే సన్నాహక సభలు నిర్వహించడంతో కాంగ్రెస్‌లో ఐక్యతకు కృషి జరిగిందనే చెప్పాలి. కాంగ్రెస్ శ్రేణులన్నీ ఒక్కతాటిపైకి వచ్చి ముందుకు సాగుతున్నాయి. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ హన్మకొండలో జరిగే రైతు సంఘర్షణ సభకురానుండడంతో కాంగ్రెస్‌లో వర్గవిభేదాలన్నీ పక్కకు పోయాయి. రాష్ట్రంలో రాహుల్



గాంధీ రెండ్రోజుల పర్యటన... కాంగ్రెస్‌లో ఉత్సాహాన్ని నింపింది. నేతల మధ్య భిన్నాభిప్రాయాలు పక్కకు పోయాయి. రైతులకు విశ్వాసం కల్పించేలా గిట్టుబాటు ధర ఇప్పించాల న్నదే కాంగ్రెస్ ఆలోచన. వ్యవసాయం కాంగ్రెస్ తొలి ఎజెండాగా ఎందుకు మారింది..ఎనిమిదేళ్ల తెరాస పాలనలో తెలంగాణ సమాజం ఎంతో నష్టపోయింది. వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంది. రైతులకు ఉచితంగా ఎరువులు ఇవ్వడంలేదు. రుణమాఫీ చేయలేదు. కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఇందులో భాజపా పాత్ర కూడా ఉందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. తెలంగాణ సమాజానికి తెరాస ప్రమాదకరంగా మారిందని, ఈ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చిందని కాంగ్రెస సీనియన్ నేత శ్రీధర్ బాబు అన్నారు. వరంగల్ రైతు సంఘర్షణ సభ ద్వారా అన్నదాతలకు కాంగ్రెస్ ఏమి చేయబోతుందో చెప్పడంతో పాటు వ్యవసాయ విధానాన్ని ప్రకటిస్తారని వెల్లడించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రాహుల్ వెళ్లి తీరతారని స్పష్టం చేశారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా... బరిలో దిగేందుకు కాంగ్రెస్ సిద్దంగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పాటు వల్ల బాగుపడ్డది ఒక్క కెసిఆర్ కుటుంబమే అని ప్రజలకు కూడా తెలిసిపోయిందని అన్నారు.

రైతుల్ని ఆత్మగౌరవంతో బతికేలా చేయాల్సిన ప్రభుత్వం దాన్ని విస్మరించి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులను కల్పిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధార పడ్డారు. అది ప్రమాదం అంచున ఉంది. వ్యవసాయాన్ని కాపాడుకోవడం ద్వారా తెలంగాణ సమాజాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. రైతు ఆత్మగౌరవంతో బతికేందుకు కావాల్సిన అన్ని రకాల నిర్ణయాలు తీసుకుంటామన్నారు. రుణమాఫీ, గిట్టుబాటు ధర, పంటలకు బీమాపై టిఆర్ఎస్ అసత్య ప్రచారాలతో కాలం గడుపుతోందని అన్నారు. పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తే రైతులు ఆత్మగౌరవంతో బతుకుతారని,కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని విస్మరించాయని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలంతా కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వారి సమస్యలను కాంగ్రెస్ మాత్రమే పరిష్కరిస్తుందిన అన్నారు. తెరాస ప్రభుత్వ నిర్లక్ష్యానికి వేలమంది రైతులు, విద్యార్థులు బలయ్యారని అన్నారు. తెరాస, భాజపా మధ్య అవగాహన ఉందని శ్రీధర్ బాబు అన్నారు. దీనిని కూడా ఎండగడుతామని అన్నారు.

# విచ్చలవిడి మద్యం విక్రయాలను అరికట్టాలి

## మాదక ద్రవ్యాలపై కఠినంగా వ్యవహరించాలి

విజయవాడ,మే3 : ఖజానా నింపడానికి మద్యం అమ్మకాల్ని బహిరంగంగా ప్రోత్సహిస్తున్న రాష్ట్రాలు, ఆ మత్తులో జరిగే నేరాలకు బాధ్యత వహించి తీరాలి. ఆ నేరాల్ని పరోక్షంగా ప్రభుత్వమే ప్రోత్సహిస్తోంది. బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని మద్రాసు హైకోర్టు 2019 మార్చిలో తీర్పు ఇచ్చారు. మద్యం మత్తులో నిందితులు చేసే నేరాల్లో రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత ఎంత అంటూ ఓ వ్యక్తి మద్రాసు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తి ఈ తీర్పు ఇవ్వడం గమనార్హం. అంటే మద్యం విక్రయాలతో ఖజానా నింపుకోవమడే కాదు.. అందుకు అకథ్యాలు జరక్కుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టు పరోక్షంగా హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా చోటు చేసుకుం టున్న అత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొన్నటికి మొన్న దుగ్గిరాల మండలం తుమ్మపూడిలో ఒంటరిగా ఉన్న వివాహిత ఇంట్లోకి మద్యం తాగి చొరబడి ఆమెను దారుణంగా హింసించి చంపిన ఘటన మరవక ముందే.. తాజాగా రేపల్లె రైల్వే స్టేషన్‌లో భర్త, పిల్లలతో ఉన్న గర్భిణీపై ముగ్గురు అఘాయిత్యానికి ఒడిగట్టారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ఓ యువకుడు మద్యం మత్తులో కన్నతల్లిపైనే అత్యాచారానికి యత్నించాడు. అడ్డుకున్న తండ్రిపై దాడికి దిగాడు. అడ్డుకోబోయిన తల్లిని బండరాయితో మోది చంపేశాడు. అనంతపురం జిల్లాలో 33 ఏళ్ల యువకుడు మద్యం మత్తులో కన్నతల్లిపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఎంత వారించినా వినకపోవటంతో తల్లిదండ్రులు అతడిని చంపి పోలీసు స్టేషన్‌లో లొంగిపోయారు.లారీ డ్రైవర్ మద్యం మత్తులో కన్న కుమార్తెపైనే అత్యాచారయత్నం చేసిన ఘటన కొన్నాళ్ల కిందట ఏలూరు జిల్లా నూజివీడులో చోటుచేసుకుంది. ఇక అంతకుముందు స్నేహితుడితో కలిసి బీచ్‌కు వెళ్లిన ఓ యువతిపై ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. మచిలీపట్నం తాలూకా కరగ్రహారం శివారు పల్లిపాలెం బీచ్‌లో నెల కిందట ఈ ఘటన చోటుచేసుకుంది. నిందితులిద్దరూ మద్యం మత్తులో.. ఆ యువతి స్నేహితుడిని కట్టేసి మరీ అతని ఎదుటే ఆమెపై సామూహిక అత్యాచారానికి ఒడి గట్టారు.సీఎం జగన్ నివాసానికి అత్యంత సమీపంలో ఉన్న సీతానగరం పుష్కర్ ఘాట్‌కు.. కాబోయే భర్తతో కలిసి విహారానికి వెళ్లిన యువతిపై ఇద్దరు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ ఘటనకు పాల్పడక ముందు నిందితులు మద్యం, గంజాయి తాగి ఉన్నారు. ఆ మత్తులో ఓ వ్యక్తినీ హత మార్చారు. మద్యం మత్తులో ఉన్నవారు విచక్షణ కోల్పోతారు. తాము చేస్తున్న చర్యల పర్యవసానాల గురించి ఆలోచించరు. మత్తు ఎక్కువయ్యే కొద్దీ వారిలో పశు ప్రవృత్తి బయటపడుతుంది. మద్యం మత్తులో లేని వ్యక్తితో పోలిస్తే.. మత్తులో ఉండే వ్యక్తి నేరాలకు పాల్పడే అవకాశాలు అనేక రెట్లు ఎక్కువ. మద్యం మత్తు విచక్షణను చంపేస్తుంది. లైంగిక నేరాలకు మద్యం మత్తూ కారణమవుతుంది గనుక ఇలాంటివి నిషేధించాలి. మద్యం అమ్మకాలపై నియంత్రణ విధించాలి. అప్పుడే నేరాలను కొంతయినా అరికట్ట గలుగుతాం

# రైస్ మిల్లులపై దాడులతో కొనుగోళ్లకు ఇక్కట్లు

## ఇప్పుడే దాడులు చేయాల్సిన పనేంటి?

## దాడులను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆపాలి

## పౌరసరఫరాలశాఖ మంత్రి గుంగుల కమలాకర్

కరీంనగర్,మే3: రైస్ మిల్లుల్లో జరుగుతున్న అక్రమాల తీరుపై భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) చేస్తున్న దాడులపై తెలంగాణ పౌరసరఫరాలశాఖ మంత్రి గుంగుల కమలాకర్ స్పందించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే ఎఫ్‌సీఐ తనిఖీల వెనుక కేంద్రం ముఖ్య ఉద్దేశ్యమేమిటని ప్రశ్నించారు. రైతుల సజావుగా ధాన్యం అమ్ముకోకుండా చేసే కుట్రలో భాగంగానే ఎఫ్‌సీఐ దాడులంటూ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'తెలంగాణలో కొనుగోళ్లు ప్రారంభం కాగానే దాడులు చేస్తున్నారు. రైస్ మిల్లులలో ఉద్దేశ్య పూర్వకంగానే ఎఫ్‌సీఐ తనిఖీలు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వంపై దాడి చేయాలని, ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని కొనుగోళ్లు సంజావుగా సాగకూడదని కేంద్రం భావిస్తోంది. రైతులు పండించిన పంట రైస్ మిల్లుల వరకూ చేరకూడదని డబ్బులు అందకుండా చేయాలని కేంద్రం ఉద్దేశ్య పూర్వకంగానే తనిఖీలు చేయిస్తోంది. దానివల్ల రైతులు ఇబ్బందులు పడుతారు. వద్దు మాయం కావు.. కొనుగోళ్లు పూర్తి అయ్యాక ఫిజికల్ వెరిఫికేషన్ చేయాలని కేంద్రానికి విన్నవిస్తున్నాం. కొనుగోళ్లు పూర్తయ్యే వరకూ రైస్ మిల్లులలో ఎఫ్‌సీఐ ఫిజికల్ వెరిఫికేషన్ చేయాలి. దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెంటనే స్పందించాలి. కేంద్రానికి అధికారం ఉంది.. మేము వ్యతిరేకించడం లేదు అయితే ఇప్పుడిప్పుడే కోతలు పూర్తయ్యి ధాన్యం వస్తోంది. కాబట్టి ఇది సమయం, సందర్భం కాదు. దీనివల్ల ధాన్యం సేకరణ ఆగిపోతుంది.. రైతులకు ఇబ్బందులు కలుగుతాయి. ధాన్యం సేకరణ పూర్తయ్యాక తనిఖీలు చేస్తే సహకరిస్తామని' తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు.

మిల్లర్లు అక్రమాలు చేస్తే సహించేది లేదని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపల్లి మండలం బద్దిపల్లి, ఆసిఫ్ నగర్, నాగుల మాల్యాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఫిజికల్ వెరిఫికేషన్ పేరుతో ఈ సమయంలో మిల్లుల్లో ధాన్యం దించకుండా కేంద్రం వేధించవద్దని కోరారు. మిల్లర్లు అక్రమాలు చేస్తే సహించేదిలేదని గంగుల హెచ్చరించారు. రైతులు ధర్నాలు చేసే పరిస్థితి రావద్దని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కేసీఆర్ కృషితో గణనీయంగా పంట దిగుబడి పెరిగిందన్న ఆయన.. కేంద్రం చేతులెత్తేసేంతగా తెలంగాణ రైతన్నలు వరి పండించారని చెప్పారు. రైతు పండించిన ప్రతి గింజను కనీస మద్దతు ధరతో రాష్ట్ర ప్రభుత్వమే కొంటుందని గంగుల హామీ ఇచ్చారు



# 50:50 ఇవ్వాల్సిందే

**కేఆర్ఎంబీకి తెలంగాణ మరోలేఖ**

**కేటాయింపులకు మించి ఏపీ వినియోగిస్తోంది**

**కట్టడి దిశగా చర్యలు చేపట్టండి**



న్యూఢిల్లీ,మే3: తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి.. ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకోవడం.. ఆరోపణలు చేయడం, విమర్శలు గుప్పించుకోవడం కొనసాగుతూనే ఉంది.. ఇక, లేఖల పరంపరం ఎప్పుడూ ఆగింది లేదు.. తాజాగా, కేఆర్ఎంబీ చైర్మన్‌కు లేఖ రాశారు తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్%ా% ఈ నీటి సంవత్సరంలో కృష్ణా బేసిన్‌లో 50 : 50 నిష్పత్తిలో నీటి కేటాయింపులు చేయాలని కోరారు.. గత కేఆర్ఎంబీ మీటింగ్ లో తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలు చెప్పినప్పటికీ.. బోర్డు మినిట్స్‌లో పొందుపర్చలేదన్నారు. కృష్ణా బేసిన్‌లో నీటిని ఏపీ కేటాయింపులకు మించి వినియోగించుకోకుండా కేఆర్ఎంబీ కట్టడి చేయాలని సూచించారు.



# రైతుల కోసం వరంగల్ డిక్లరేషన్

## ఏం చేయబోతున్నామో ప్రకటించనున్న రాహుల్

## కేసీఆర్ తీరువల్ల రైతులకు తీవ్రనష్టాలు

## ఇప్పటికీ 20శాతం పంట కొనుగోళ్లు చేపట్టలేదు

## మీడియా సమావేశంలో ఎంపీ కోమటిరెడ్డి

యాదాద్రిభువనగిరి,మే3: రైతులకు ఏమి చేయబోతున్నామనేది వరంగల్ సభలో రాహుల్‌గాంధీ ప్రకటిస్తారని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఓయూకి రాహుల్‌గాంధీ వచ్చి విద్యార్థులతో మాట్లాడుతారని స్పష్టం చేశారు. ఆయనను అడ్డుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. భువనగిరి గెస్ట్ హౌస్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. తెరాస ప్రభుత్వ పతనానికి వరంగల్‌లో నిర్వహించే రాహుల్ సభ నాందీ పలుకుతుందని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏడాదిలోపే ఎన్నికలు వస్తాయని ఆయన జోస్యం చెప్పారు. రైతుల తలరాతలు మార్చేలా రూపొందించిన డిక్లరేషన్ సహా... ప్రభుత్వం వస్తే చేపట్టే కార్యక్రమాలను రాహుల్‌గాంధీ ప్రకటిస్తారని చెప్పారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం లో రాహుల్‌గాంధీ పర్యటిస్తారన్న కోమటిరెడ్డి.. ఆయనను అడ్డుకునే హక్కు ఎవరికి లేదని తేల్చిచెప్పారు. వరంగల్ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భువనగిరిలోని గెస్ట్ హౌస్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమం పుట్టిందే వరంగల్ గడ్డమీద.

రైతు వ్యతిరేక ప్రభుత్వమే లక్ష్యంగా రాహుల్ గాంధీ సభ. రైతులకు మేం ఏం చేయబోతున్నామో సభలో వివరిస్తాం. పండించిన పంటను దొడ్డు బియ్యం కొనమని చెప్పి కేంద్రానికి లేఖరాసిన ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి అని చెప్పిండు. కేంద్రంపై పోరాడుతానని పది రోజులు దిల్లీకి వెళ్లిండు. అన్ని ధరలు పెరిగిన సమయంలో తక్కువ ధరకే రైతులు అమ్ముకున్నారు. ఎకరానికి 25 వేల పెట్టుబడి అయింది. ఇప్పటివరకు 20 శాతం కూడా కొనుగోళ్లు పూర్తి కాలేదు. రైతుల తలరాతలు మార్చేలా వరంగల్ డిక్లరేషన్ ఉంటుందని అన్నారు. రైతులు ముఖ్యమా నీకు సెక్రటరియేట్ ముఖ్యమా అని కోమటిరెడ్డి అన్నారు. వరి వేస్తే ఉరి అన్నారని.. కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్న ముఖ్యమంత్రి దిల్లీకి వెళ్లి ధర్నాలు చేశారని ఎద్దేవా చేశారు.


సెక్రటేరియట్‌ను కూల్చి రూ.3 వేల కోట్లు ఖర్చు చేశారని దుయ్యబట్టారు. నాలుగు కోట్ల ప్రజలు బాగుండాలని ఏర్పడిన తెలంగాణలో నిధులు, నీళ్లు లేవన్నారు. రైతు బంధు కౌలు రైతులకు లేకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏడాది లోపే ఎన్నికలు వస్తాయని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రంజాన్ సందర్భంగా భువనగిరి ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం బొమ్మైని మార్చే ప్రసక్తి లేదు

**2023 ఎన్నికల వరకు ఆయనే సిఎంగా ఉంటారు**

**పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టిన బిజెపి అధిష్టానం**

బెంగళూరు,మే3: 2023 అసెంబ్లీ ఎన్నికల వరకు బసవరాజు బొమ్మై కర్ణాటక ముఖ్యమంత్రిగా కొనసాగుతారని బిజెపి పేర్కొంది. అమిత్‌షా రాష్ట్ర పర్యటన నేపథ్యంలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు పూర్తి స్థాయిలో కర్ణాటకలో నాయకత్వ మార్పులు ఉంటాయంటూ వార్తలు వెలువడిన సంగతి తెలిసిందే. ఈ వార్తలు ఊహాజనితమేనని, ముఖ్యమంత్రిగా బసవరాజ్ బొమ్మై కొనసాగుతారని కర్ణాటక పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి అరుణ్ సింగ్ మంగళవారం



తెలిపారు. సిఎం మార్పు జరుగుతుందంటూ ఎవరూ కలలు కనవద్దని, ఆ ప్రసక్తే లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ బిజెపికి బొమ్మై నాయకత్వం వహిస్తారని, అమిత్ షా కూడా ప్రకటించారని చెప్పారు. ప్రస్తుతం బొమ్మై క్యాబినెట్‌లో ఐదు ఖాళీలు ఉన్నాయని, రెండు, మూడు రోజుల్లో క్యాబినెట్ విస్తరణ ఉండవచ్చని అన్నారు. కర్ణాటకలో నాయకత్వ మార్పు జరగనుందనే ఊహాగానాలను బీజేపీ నేతలు కొట్టివేశారు. ఇవి కేవలం ఊహాజనితమేనని, ముఖ్యమంత్రిగా బసవరాజ్ బొమ్మై కొనసాగుతారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు పూర్తి స్థాయిలో కర్ణాటకలో నాయకత్వ మార్పులు ఉంటాయంటూ కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. వీటిపై సింగ్ స్పందిస్తూ, ఊహాజనితమైన ప్రశ్నలకు జవాబులు ఉండవని అన్నారు. ప్రధాని నాయకత్వంలో పేదలు, రైతుల కోసం బొమ్మై పని చేస్తున్నారని కర్ణాటక పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జిగా కూడా ఉన్న సింగ్ తెలిపారు. ఆయన వ్యాఖ్యలను రెవెన్యూ మంత్రి ఆర్.అశోక కూడా సమర్ధించారు. సీఎం మార్పు జరుగుతుందంటూ ఎవరూ కలలు కనవద్దని, ఆ ప్రసక్తే లేదని ఆయన చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి బొమ్మై నాయకత్వం వహిస్తారని హోం మంత్రి అమిత్ షా కూడా ప్రకటించారని, పార్టీ అగ్రనాయకత్వం ఆశీస్సులు బొమ్మైకి ఉన్నాయని చెప్పారు. మైసూరులో గత వారంలో జరిగిన ఓ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) బీఎల్ సంతోష్ చేసిన వ్యాఖ్యలు కర్ణాటకలో నాయకత్వ మార్పులు జరగవచ్చనే ఊహాగానాలకు తావిచ్చాయి. కొత్తరక్తం ఎక్కించాలంటే మార్పులు తప్పనిసరని సంతోష్ వ్యాఖ్యానించారు. దీంతో గుజరాత్ తరహాలో ముఖ్యమంత్రితో సహా మొత్తం అందరినీ మార్చనున్నారనే అభిప్రాయం పార్టీ వర్గాల నుంచి వినిపించింది. అయితే అలాంటి వార్తలేమీ తమ వద్ద లేదని, ఇవి కేవలం ఊహాగానాలేనని మాజీ సీఎం బీఎస్ యడియూరప్ప కొట్టిపారేశారు. రెండు, మూడు రోజుల్లో క్యాబినెట్ విస్తరణ ఉండొచ్చని, దీనిపై తుది నిర్ణయంతో అమిత్‌షా బెంగళూరు వస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం బొమ్మై క్యాబినెట్‌లో ఐదు ఖాళీలు ఉన్నాయి.

# గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ

## ఎమ్మెల్యే అశ్విన్ కొత్వాల్ పార్టీకి రాజీనామా

అహ్మదాబాద్,మే3: గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఖేద్‌బ్రహ్మ నియోజకవర్గం ఎమ్మెల్యే అశ్విన్ కొత్వాల్ తన ఎమ్మెల్యే పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను గుజరాత్ అసెంబ్లీ స్పీకర్ నీమాబేన్ ఆచార్యకు సమర్పించారు. ఈ సందర్భంగా అశ్విన్ కొత్వాల్ మీడియాతో మాట్లాడారు. 2007 నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఇప్పటికీ మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఖేద్‌బ్రహ్మ నియోజకవర్గ ప్రజలకు సేవలందించాను. తన నియోజకవర్గంలో ఉన్న గిరిజనులు బాగుపడాలంటే తాను బీజేపీలో చేరక తప్పడం లేదు. బీజేపీ వల్లే గిరిజనుల అభివృద్ధి సాధ్యమని తాను నమ్ముతున్నానని కొత్వాల్ తెలిపారు. నరేంద్ర మోదీ గుజరాత్‌కు ముఖ్యమంత్రిగా ఉన్నప్పట్నుంచి ఆయన పనితీరును పరిశీలిస్తున్నానని పేర్కొన్నారు. అప్పట్నుంచే ఆయన పని విధానం తనను ఇంప్రెస్ చేసిందని కొత్వాల్ స్పష్టం చేశారు.

# దేశంలో రాజకీయ పరిస్థితులు బాగా లేవు

## బిజెపిపై మండిపడ్డ బెంగాల్ సిఎం మమతా

కోల్‌కతా,మే3: దేశంలోని ప్రస్తుత పరిస్థితి ఎంతమాత్రం బాగాలేదని, ఒంటరి రాజకీయాలే ఇందుకు కారణమని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అన్నారు. కోల్‌కతాలోని రైన్-డ్రెంచ్డ్ రెడ్ రోడ్‌లో మంగళవారం జరిగిన ఈద్ ప్రార్థనల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమత్రి మమతా బెనర్జీ మరోసారి బిజెపిపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలెవరూ భయపడవద్దని, మంచి భవిష్యత్తు కోసం అంతా కలిసికట్టుగా ఉండాలని కోరారు.

దేశంలో ప్రస్తుత పరిస్థితి ఏమీ బాగోలేదు. విభజించి పాలించే విధానాలు, ఒంటరి రాజకీయాలు ఏమాత్రం సరికాదు. భయపడొద్దు...కలిసికట్టుగా పోరాడుదాంఅని మమతఅన్నారు. తాను కానీ, తన పార్టీ కానీ, ప్రభుత్వం కానీ ప్రజలకు కష్టం కలిగించే ఎలాంటి చర్యలు చేపట్టదని భరోసా ఇచ్చారు. రెడ్-రోడ్డులో జరిగిన ఈద్ ప్రార్థనల్లో సుమారు 14,000 మంది పాల్గొన్నారు. అయితే అభిషేక్ బెనర్జీ 2036లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అవుతారంటూ టీఎంసీ అధికార ప్రతినిధి కునాల్ ఘోష్ చేసిన ట్వీట్‌పై ఆ పార్టీ ఎంపీ అపురూప్ పోద్దార్ మరింత క్లారిటీ ఇచ్చారు. మమతా బెనర్జీ 2024లో ప్రధాని అవుతారని, అభిషేక్ బెనర్జీ బెంగాల్ ముఖ్యమంత్రి అవుతారని పొద్దార్ జోస్యం చెప్పారు. ఆరెస్సెస్ ఎంపిక చేసిన రాష్ట్రపతి 2024లో మమతా బెనర్జీతో ప్రమాణ స్వీకారం చేయిస్తారని, అభిషేక్ బెనర్జీ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అవుతారని పొద్దార్ ట్వీట్ చేశారు. అయితే, గంటలోపే ఆ ట్వీట్‌ను ఆమె డిలీట్ చేయడం గమనార్హం.

# రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు క్యాన్సర్ చికిత్స

## భద్రతా మండలి కార్యదర్శి నికోలారు పత్రుషేవ్‌కు అధికారం

## అమెరికాకు చెందిన వార్తా సంస్థ న్యూయార్క్ పోస్టు వెల్లడి

మాస్కో,మే3: రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ క్యాన్సర్ చికిత్స తీసుకోనున్నారని, ఈ నేపథ్యంలో అధికారిక బాధ్యతలను తాత్కాలికంగా బదిలీ చేయనున్నారని అమెరికాకు చెందిన వార్తా సంస్థ న్యూయార్క్ పోస్టు తెలిపినట్లు సమాచారం. ఆ దేశ భద్రతా మండలి కార్యదర్శి నికోలారు పత్రుషేవ్‌కు తాత్కాలికంగా అధికారాన్ని అప్పగించే అవకాశం ఉందని తెలిపింది. పుతిన్ తప్పనిసరిగా ఆపరేషన్ చేయించుకోవాలని వైద్యులు తెలిపారని, రష్యా మాజీ ఫారిన్ ఇంటెలిజెన్స్ సర్వీస్ లెఫ్టినెంట్ జనరల్ నిర్వహిస్తున్న టెలిగ్రామ్ ఛానెల్‌లో పేర్కొన్నట్లు న్యూయార్క్ పోస్టు తెలిపింది. ఇటీవల కాలంలో పుతిన్ అనారోగ్యంగా కనిపించడంతో ఆయనకు క్యాన్సర్, పార్కిసన్స్ వ్యాధితో బాధపడుతున్నట్లు రకరకాల వార్తలు వచ్చాయి. అయితే దాన్ని ధ్రువీకరించే ఆధారాలు తమ వద్ద లేదని, మీడియా నివేదికలను ధ్రువీకరించడం సాధ్యం కాదని పెంటగాన్ ప్రతినిధి జాన్ కిర్బీ అన్నారని.. అమెరికా అధికారి ఒకరు తెలిపినట్లు న్యూయార్క్ పోస్టు నివేదించింది.

# తెలంగాణలో పెరిగిన ఎండల తీవ్రత

## బేగంపేటలో కారు దగ్ధం

## వడదెబ్బకు ఇప్పటి వరకు 8మంది మృతి

హైదరాబాద్,మే3: రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. భారీ నమోదవుతున్న ఉష్ణోగ్రతలు ప్రమాదానికి దారితీస్తున్నాయి. ఇప్పటికే పలు వాహనాలు అగ్ని ప్రమాదానికి గురవగా.. తాజాగా నగరంలోని బేగంపేటలో కారులో మంటలు



చెలరేగాయి. కారులోంచి పొగలు రావడంతో వెంటనే అప్రమత్తమై కారులోనివారు కిందకుదిగడంలో ప్రమాదం తప్పినట్లయ్యింది. ఆ తర్వాత కారంతా మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపకశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేస్తున్నారు. ప్రమాదానికి సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

తెలంగాణలో ఎండలో బెంబేలెత్తిస్తున్నాయి. వడదెబ్బతో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. హన్మకొండకు చెందిన సెంట్రింగ్ కార్మికుడు జున్ను రాజు గీసకొండలో పని చేస్తూ అస్వస్థతకు గురై మృతి చెందారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన సారంగం వాటర్ బాటిళ్లు విక్రయిస్తూ వడదెబ్బతో బస్టాండ్?లో మృతి చెందారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో రాజయ్య.. యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్డి నాయక్ తండాలో బుజ్జమ్మ ఎండ తీవ్రతో చనిపోయారు. నాగారం మండలం ఈటూరులో అంజయ్య, ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూరు మండలం రాజులగూడు తండాకు చెందిన కూలీ బాలాజీ వడదెబ్బకు బలయ్యారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గాదేపాడులో వృద్ధుడు పుల్లయ్య, చింతకాని మండలం గాంధీనగర్‌కు చెందిన మారెముత్తు ఎండల తీవ్రతతో వడదెబ్బకు లోనై చనిపోయారు. రాష్ట్రంలో ఎండలు మండిపోతుండటంతో చాలా ప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి.

# సామాజిక వివక్షను వ్యతిరేకించిన బసవేశ్వరుడు

## తెలంగాణ భవన్‌లో ఘనంగా జయంతి వేడుకలు

న్యూఢిల్లీ,మే3: సామాజిక వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయవాది, వీరశైవ మత స్థాపకుడు మహాత్మ బసవేశ్వరుడని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డాక్టర్ గౌరవ్ అన్నారు. బసవేశ్వరుడి 889వ జయంతి వేడుకలు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. రెసిడెంట్ కమిషనర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ అధ్యక్షతన జరిగిన ఈ జయంతి వేడుకల్లో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మహాత్మ బసవేశ్వరుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ.. అభ్యుదయవాది, వీరశైవ మత స్థాపకుడు మహాత్మ బసవేశ్వరుని జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సమసమాజ స్థాపనకు పాటు పడిన వారిని స్మరిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో ఒకరని, కుల, మత భేదాలు లేని సమాజ స్థాపనకే అవిరళ కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త బసవేశ్వరుడని తెలిపారు. మనుషులందరూ ఒక్కటే, కులాలు, ఉపకులాలు లేవన్న మహాత్మ బసవేశ్వరుని ఉపదేశాన్ని ప్రజలందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మహాత్మ బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడవాల్సిన ఆవశ్యకత ఎంతగానో ఉందని అలా నడవడమే, మనం ఆయనకిచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు.

# పిల్లల సాక్షిగా ముగ్గురి మెళ్లో తాళి

## గిరిజన తెగకు చెందిన వ్యక్తి నిర్వాకం

భోపాల్,మే3: ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. ఒకేసారి ఏకంగా ముగ్గుర్ని భోపాల్‌కు చెందిన ఓ వ్యక్తి.ళ్లి చేసుకున్నాడు 15ఏళ్లుగా ఆ ముగ్గురితో సహజీవనం చేస్తున్న ఆయన ఒకే మండపంలో వారి మెడలో మూడు ముళ్లు వేశాడు. తమ పిల్లల సమక్షంలో అంగరంగ వైభవంగా పెళ్లి తంతు నిర్వహించారు. మధ్యప్రదేశ్‌లో గిరిజనులు అత్యధికంగా నివసించే అలిరాజ్‌పూర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. అలిరాజ్‌పూర్ జిల్లాలోని నాన్‌పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సామ్రాత్ మౌర్య (40) నన్ బాయి, మేళా, సక్రితో అనే ముగ్గురు మహిళలతో సహజీవనం చేస్తున్నాడు. తాజాగా ఆ ముగ్గురిని పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్న ఆయన గిరిజన సాంప్రదాయం ప్రకారం మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా వివాహతంతు పూర్తి చేసుకున్నాడు. ఏప్రిల్ 30న జరిగిన ఈ పెళ్లి వేడుకలో ఆయన ముగ్గురు కూతుళ్లు, ముగ్గురు కొడుకులు కూడా పాల్గొన్నారు. 2003లో నన్ బాయితో పరిచయం కాగా.. మేళాతో 10ఏండ్ల నుంచి సహజీవనం చేస్తున్నాడు. నాలుగేళ్ల క్రితం మూడో భార్య సక్రితో ప్రేమలో పడ్డట్లు మార్య చెప్పాడు. ముగ్గురి భార్యల్లో ఒకరు స్కూల్‌లో ప్యూన్‌గా పనిచేస్తుండగా.. మిగిలిన ఇద్దరు వ్యవసాయంతో పాటు ఇంటి పనులు చూసుకుంటున్నారు.

# ఓయూకు రాహుల్ వస్తే విద్యార్థులు చెడిపోతారు: ఎర్రబెల్లి

వరంగల్,మే3: రాహుల్ ఓయూకి వస్తే విద్యార్థులు చెడిపోతారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. వరంగల్‌లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పర్యటనతో ఏమీ సాధించలేరని మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేత రాహుల్ ఉస్మానియా యూనివర్సిటీలో పర్యటించడంపై అనుమతికి తుది నిర్ణయం వర్సిటీదేనని చెప్పారు. ఓయూకు వెళ్లి నైట్ క్లబ్‌లో పార్టీ గురించి చెప్తారా అని ఎద్దేవా చేశారు.



## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ మే 03 (ప్రజామంటలు):** సనత్ నగర్ మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్ రెడ్డి ముస్లిం సోదరులకు మంగళవారం రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. సనత్ నగర్ మాజీ కార్పొరేటర్ మహ్మద్ అయుబ్ ఖాన్, సీనియర్ నాయకులు మహ్మద్ ఉస్మాన్, అసిఫ్ ఖాన్ తదితరుల నివాసాలకు వెళ్ళి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, అలాయ్ బలాయ్ తీసుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన రంజాన్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో సనత్ నగర్ కాంగ్రెస్ సీనియర్ నేతలు కే. శ్రీనివాస రెడ్డి, నరేందర్, వంశీ, రవికాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా నైపుణ్యం పెంపొందించేందుకు వేసవి శిక్షణ శిబిరాలు

**ఇబ్రహీంపట్నం మే 03 (ప్రజామంటలు):** క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు వేసవిలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని ఇబ్రహీం పట్నం సర్పంచ్ నేమూరి లతా సత్యనారాయణ అన్నారు. మంగళవారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మండలంలోని ఇబ్రహీంపట్నం ఉన్నత పాఠశాలలో వాలీబాల్




కోచింగ్ క్యాంపును సర్పంచ్ లతా సత్యనారాయణ, ఎంపిటిసి తిమ్మని రాములు, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిరాల గణేష్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ రాజు, కరాటే శిక్షకుడు అవినాష్ ప్రారంభించారు. 14 ఏళ్ల లోపు వయసు గల బాలబాలికలు ఈ 30 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... క్రీడల ద్వారా శారీరక, మానసిక, వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని వ్యాఖ్యానించారు.




వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన, పౌరసరఫరాల శాఖ, బిసి సంక్షేమ శాఖా మంత్రి గంగుల కమలాకర్, కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, గ్రామ సర్పంచ్ కదారి శాంత శ్రీనివాస్

## కరాటే విద్యార్థులకు పాలు, గుడ్లు అందజేసిన డాక్టర్ బిక్షపతి

**జనగామ మే 03 (ప్రజామంటలు):** ఉచిత వేసవి కరాటే శిక్షణ కేంద్రంలో మంగళవారం స్వంత ఖర్చులతో పాలు, గుడ్లు విశ్రాంత ఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి పంపిణీ చేశారు. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక



అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారులు వంగ భీమరాజు మాట్లాడుతూ.... ఉచిత వేసవి శిక్షణ కేంద్రం బాలబాలికలకు జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో మాస్టర్ కొయ్యడ రవి జనగామ బతుకమ్మ కుంట లో నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో మంగళవారం పాలు, గుడ్లు అందజేసిన డాక్టర్ మాచర్ల బిక్షపతి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు మద్దెల కార్తీక్, బింగి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా జనగామ బిజెపి నాయకులు ఈద్ గా వద్ద ముస్లింసోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా పవిత్రంగా రంజాన్ ఉపవాస దీక్షలు నిర్వహించిన ముస్లిం సోదరులను కలిశారు. శుభాకాంక్షలు కలిసి తెలిపిన వారిలో బిజెపి పట్టణ ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల శ్రీనివాస్, జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్, బిజెపి పట్టణ నాయకులు అశోక్ ఉన్నారు.

రంజాన్ సందర్భంగా ధర్మపురి పట్టణ కేంద్రంలో పలువురు ముస్లింల ఇండ్లకు వెళ్లి కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్. అనంతరం మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు రంజాన్ సంధర్భంగా ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించారు.



## జర్నలిస్ట్ పై హత్యాయత్నంకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**మంత్రి కొప్పుల, జడ్పీటిసి బాధినేని అండదండలతోనే దాడులు - హత్యాయత్నం**

**దాడికి పాల్పడ్డ వారిని పార్టీ నుండి, పదవుల నుండి తొలగించాలి**

**దళితులకు కూడా తీరని అన్యాయం చేస్తున్నా పట్టించుకోని దళిత మంత్రి**

**బుగ్గారం జిపి నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి : పౌర హక్కుల సంఘం డిమాండ్**

**బుగ్గారం మే 03 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం లో జర్నలిస్ట్, ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి పై ఆదివారం జరిగిన హత్యాయత్నం, మరో జర్నలిస్ట్, విడిసి వైస్ చైర్మన్ నక్క చంద్రమౌళి అక్రమ నిర్బంధానికి రాష్ట్ర ప్రభుత్వమే



బాధ్యత వహించాలని, మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీటిసి బాధినేని రాజేందర్ అండదండలతోనే ఈ నిర్బంధాలు, దాడులు – హత్యాయత్నం, సుపారి హత్యల ప్రయత్నం కొనసాగుతోందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మధన కుమార స్వామి ఆరోపించారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట జర్నలస్ట్ చుక్క గంగారెడ్డి పై ఆదివారం జరిగిన దాడిని, దళిత జర్నలిస్ట్ నక్క చంద్రమౌళి అక్రమ నిర్బంధాన్ని పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీలు, దళిత లిబరేషన్ ఫ్రంట్‌లు తీవ్రంగా ఖండించాయి. మంగళవారం బుగ్గారం గ్రామంలో ఈ సంఘాల నేతలు పర్యటించి జర్నలిస్ట్ గంగారెడ్డి పై జరిగిన హత్యాయత్నం, దళిత బిడ్డ నక్క చంద్రమౌళి అక్రమ పోలీస్ నిర్బందాలపై నిజనిర్ధారణ చేపట్టారు. ఈసందర్భంగా వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమార స్వామి మాట్లాడుతూ గ్రామంలోని పలు కులసంఘాల వారిని, ప్రజలను కలిసి బుగ్గారం గ్రామంలో, మండలంలో జరుగుతున్న అవినీతి – అక్రమాలు, నిధుల దుర్వినియోగం, అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల ఆగడాలను ప్రజల నుండి తెలుసుకొని వాస్తవాలను గ్రహించామన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న అధికారులపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం, ఐకెపి లో జరిగిన అక్రమాలను వెలికి తీసినందుకే కుట్రతో, ఉద్దేశ్య పూర్వకంగా చుక్క గంగారెడ్డి ని హత్యచేసేందుకు ఈదాడి చేసినట్లు మా నిజ నిర్ధారణలో తేలిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కేటీఆర్ లు ఇప్పటికైనా చిత్తశుద్ధితో వ్యవహరించి జర్నలిస్ట్ లపై, ఆర్టీఐ కార్యకర్తలపై రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దాడులపై ప్రత్యేక శ్రద్ధ వహించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్ట్ పై దాడికి కారకురాలైన సర్పంచ్ మూల సుమలత, సర్పంచ్ భర్త మూల శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపిపి జోగినిపెల్లి సుచెందర్ రావు లను పదవుల నుండి, పార్టీ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. వీరితో పాటు దాడిలో పాల్గొన్న మూల శంకరయ్య, నగునూరి శ్రీనివాస్ గౌడ్, కండ్లే అనిల్ ఇతర వ్యక్తులను అందరినీ చట్టపరంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కేసులో సెక్షన్ 307 కూడా చేర్చి వెంటనే దాడిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరినీ వెంటనే కేసులో చేర్చి అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపాలని కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ మాట్లాడుతూ బుగ్గారం లో టిఆరెస్ నాయకులు దళితులకు కూడా తీరని అన్యాయం చేస్తున్నా దళిత మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. విడిసి చైర్మన్, ఆర్టీఐ కార్యకర్తలు అయిన జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి, వైస్ చైర్మన్ నక్క చంద్రమౌళి పై జరుగుతున్న కుట్రపూరిత చర్యలకు , ఆకుటుంబాలకు ఇకముందు కూడా ఏది జరిగినా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, జడ్పీటిసి బాదినేని రాజేందర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ లే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బుగ్గారం జిపి నిధుల వివరాలు శ్వేత పత్రం ద్వారా విడుదల చేసి ప్రజలకు తెలియ జేయాల్సిన బాధ్యత వారిదేనని సూచించారు. దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్, జిల్లా అధ్యక్షులు రాజేష్ ప్రవీణ్ లు మాట్లాడుతూ ఆర్టీఐ కార్యకర్తలు గా, ప్రముఖ జర్నలిస్టు లుగా, బుగ్గారం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లుగా ఉన్న చుక్క గంగారెడ్డి, నక్క చంద్రమౌళి లపై ఉద్దేశ్య పూర్వకముగా దాడులు, నిర్బంధాలు చేయడం, ఎస్సీ కార్పొరేషన్ లోన్ రాకుండా అడ్డుకోవడం ఈ పాలకుల అవినీతి – అక్రమాలకు, రౌడీయిజానికి, గుండాయిజానికి నిదర్శనాలు అన్నారు.

మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పిటిసి బాధినేని రాజేందర్‌లు ప్రత్యేకంగా వీటికి బాధ్యులని, వారి కనుసన్నల్లోనే ఇవన్నీ కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఇకముందైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను వారు డిమాండ్ చేశారు. ఈ నిజనిర్ధారణలో, విలేఖరుల సమావేశంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు నార వినోద్, సహాయ కార్యదర్శి బొడ్డుపెల్లి రవి, సహాయ కార్యదర్శి గడ్డం సంజీవ్ కుమార్, కోశాధికారి పోగుల రాజేశం, ఈసీ మెంబర్ లు కడ రాజన్న, మోటపలుకుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలు

**భక్తి శ్రద్ధలతో జరుపుకున్న రంజాన్ ముస్లింలు**

**చిగురుమామిడి మే 03 (ప్రజామంటలు):** ఈద్ ముబారక్ పరమత సహనాన్ని , మతసామరస్యాన్ని, ఆధ్యాత్మికతను






చాటే పవిత్రమైన పండుగ .. ఈదుల్ ఫితర్ రంజాన్ పండుగను చిగురుమామిడి మండల వ్యాప్తంగా ముస్లింలు మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండలం లోని మేజర్ గ్రామమైన ఇందుర్తి లో మజీద్ అధ్యక్షుడు నన్నేమియా ఆధ్వర్యంలో, ఈద్గాహ్ లో మత గురువు ముఫ్తి సాదుల్లా ఖురాన్ బోధనలు వివరించి ఖుత్బా ను చదివారు. అనంతరం ఆరు ఎక్కువ తక్బీర్ లతో రెండు రకాతుల ఈదుల్ ఫితర్ వాజీబ్ నమాజ్ ను ఆచరించారు.

దుఆ కార్యక్రమంతో ఈద్ నమాజ్ ముగిసింది. అనంతరం పిల్లలు, పెద్దలు ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పండుగ రోజు సందర్భంగా ఫిత్రా దానాలు, సెమియాలను షీర్ ఖుర్మాను హిందూ సోదరులను తమ తమ ఇంటికి ఆహ్వానించి ఆత్మీయంగా పంచిపెట్టారు. మండలం లోని ఉల్లంపల్లి, కొండాపూర్, చిన ముల్కనూర్, ముదిమణిక్యం, బొమ్మనపల్లి, రేకొండ, సుందరగిరి, నవాబుపేట తదితర గ్రామాల్లో రంజాన్ పండుగ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అబ్రార్, నిజామోద్దీన్, జావిద్, ఉస్మాన్, ఉమ్మర్ షంషేర్, ఎక్బాల్, మక్బుల్, అఫ్సర్, అమీన్ పాషా, ఆఫ్రోస్, బషీర్, సలీం, సాధిఖ్, అబ్బాస్, అశ్వక్ తదితరులు పాల్గొన్నారు.

## కథలాపూర్ మండలంలో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు


**కథలాపూర్ మే 03 (ప్రజామంటలు):** ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించే రంజాన్ పండుగ మండలంలో ఘనంగా జరిగింది. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి తమ ప్రత్యేకతను చాటుకున్న ముస్లిం సోదరులు



మంగళవారం ఉదయమే లేచి తల స్నానాలు చేసి, కొత్త దుస్తులు ధరించి ఈద్గాలకు వెళ్ళి నమాజులు నిర్వహించారు. రంజాన్ పురస్కరించుకుని మండలం లోని కథలాపూర్, తాండ్రియాల, పెగ్గెర్ల, భూషణ్ రావు పేట, కలికోట, గంభీర్పూర్, బొమ్మెన, తక్కల్లపెల్లి మసీదులను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. పెద్దఎత్తున ఈద్గాలలో ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. హిందువులు సైతం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాగా, మండల టీఆరెఎస్ అధ్యక్షుడు గడీల గంగ ప్రసాద్ రంజాన్ సందర్భంగా తాండ్రియాల ఈద్గా పరిసరాలను పరిశుభ్ర పరిచి ముస్లింలకు రంజాన్ వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సిరికొండ గ్రామ సర్పంచ్ గాండ్ల వీణ స్వామి, ఎంపిటిసి దొప్పల హైమవతి జలంధర్ లు ముస్లింలతో కలిసి ప్రతేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శభాకాంక్షలు తెలిపారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నూతన వస్త్రాలు ధరించి ఆయా గ్రామాల ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనేందుకు వందలాదిగా తరలి రావడంతో సందడి వాతావరణం నెలకొంది.

## రాజన్న ఆలయ ఈవోకు మానవ హక్కుల కమిషన్ నోటీసులు

**వేములవాడ మే 03 (ప్రజామంటలు):** శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడ (ఈఓ) కార్యనిర్వహణాధికారికి హైదరాబాద్ మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన



Dis. No. 2765

FORM - A
Regulation 16[b]

By Whats-app/Phone

TELANGANA STATE HUMAN RIGHTS COMMISSION
"Gruhakalpa", M.J. Road, Hyderabad - 500001.
Tel : 040-24601572 Fax : 040-24601573

NOTICE

H.R.Case No. 1702/2022 Dated 28/04/2022

To
1.The Executive Officer,
Sri Raja Rajeshwara Swamy Devasthanam,
Vemulawada, Rajanna (Siricilla) District.

Whereas the complaint / letter received from Mr. Gadapa Kishore Rao was considered by the Commission and the following order was passed :-

Call for a report from the Executive Officer of Sri Raja Rajeshwara Swamy Devasthanam, Vemulawada. Call on 05-07-2022.

Now, THEREFORE TAKE NOTICE that the above mentioned matter will be listed for further consideration before the Commission on 05-07-2022 and will be taken up on that day at 10.30 a.m. before which date you are required to submit the requisite information / report-3sets.

Take FURTHER NOTICE that in the event of any default, the Commission may proceed to take such action as it deems proper.

Dated - 25/04/2022
//BY ORDER//

(C. Vidyadhar Bhatt)
Secretary & C.E.O
28/4/22

Encl : Copy of the Complaint & Enclosures.

For Information to :
Mr. Gadapa Kishore Rao
S/o. Satyanarayana,
R/o. # 8-6-30, Sai Nagar,
Vemulawada-505302,
Rajanna Sircilla District,
# 9948882875.

Note : 1. The report/information shall be signed with rubber stamp and furnished only by the authority, to whom the notice is issued and not by anybody else.
2. The report/information furnished to the Commission shall not be endorsed or copy marked to any other officials and vice versa.

వసతులు కల్పించాలని విశ్వహిందూ పరిషత్ వేములవాడ శాఖ తరఫున పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించక పోవడంపై మానవ హక్కుల కమిషన్ విశ్వహిందూ పరిషత్ తరఫున ఆశ్రయించడం జరిగింది. దీనికి హైదరాబాద్ మానవ హక్కుల కమిషన్ స్పందించి తేదీ 05-07-2022 రోజున మానవహక్కుల కమిషన్ ఎదుట ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. రాజన్న ఆలయంలో భక్తులకు సరైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో పాటు మహిళలు ఆరు బయట స్నానాలు చేసి బయటే దుస్తులు మార్చుకోవడం వారికి డ్రెస్ చేంజింగ్ రూమ్స్ ఏర్పాటు చేయకపోవడం తదితర పూర్తి ఆధారాలతో భక్తుల మనోభావాలు హక్కులను కాలరాస్తున్న ఈఓ పై మానవ హక్కుల ఉల్లంఘన కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని కమిషన్ ను ఆశ్రయించడంతో స్పందించిన కమిషన్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. మునుముందు భక్తుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే విశ్వహిందూ పరిషత్ తరపున సహించేది లేదని గడప కిషోర్ రావు, నాగుల రాముల్ గౌడ్ హెచ్చరించారు.



రంజాన్ పండుగ సందర్భంగా జగిత్యాల పట్టణం లోని మజీద్ ఏ ఫాతిమా, ఈద్గా, ఖిల్లా, మరియు టీఆర్. నగర్ ఈద్గా లో ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ డా. బోగ శ్రావణీ ప్రవీన్. వారి వెంట జగిత్యాల మైనారిటీ అధ్యక్షులు ముజ్జు భాయ్, వైస్ చైర్మన్ గోలి.శ్రీనివాస, స్థానిక కౌన్సిలర్ పంబల రామ్, నాయకులు బాలే శంకర్, ఆనందరావు, రాజ్ కుమార్ ఉన్నారు.

## సి.సి. కెమెరాలకు ప్రారంభించిన ఏసీపీ వాసాల సతీష్

**హుస్నాబాద్ మే 03 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెల్లగడ్డ గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ మొగిలి నాయక్ ప్రోత్సాహంతో దాత లావుడ్య వీరన్న నాయక్ సహకారంతో ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలను ఏసిపి వాసాల సతీష్, ఎంపీపీ మానసతో కలిసి ప్రారంభించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, గ్రామాల్లో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు




చక్కగా ఉపయోగపడుతయని ఏసిపి సతీష్ అన్నారు. సీసీ కెమెరాలు పెట్టడమే కాకుండా వాటిని సరిగా మెయింటెనెన్స్ చేయాలన్నారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు మరి కొంతమంది దాతలు ముందుకు రావాలని కోరారు. గ్రామంలోకి అపరిచిత వ్యక్తులు వచ్చిన, నేరాలు జరిగిన గుర్తించడానికి పోలీసులకు సీసీ కెమెరాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని, సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకారం అందించిన దాత వీరన్న నాయక్ ను, గ్రామ సర్పంచ్ లక్ష్మి లింగయ్యలను ఈ సందర్భంగా ఎంపీపీ మానస అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ రఘుపతి రెడ్డి, ఎస్సై శ్రీధర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బసవేశ్వరుడు గొప్ప మానవతావాది, సంఘ సంస్కర్త

**జగిత్యాల మే 03 (ప్రజామంటలు):** బసవేశ్వరుడు గొప్ప మానవతావాది అని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల నాగరాజు అన్నారు. శ్రీ మహాత్మ



బసవేశ్వర 889 వ జయంతి వేడుకలను జగిత్యాల జిల్లా కేంద్రంలో వీరశైవ సమాజం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. జగిత్యాలలోని బసవేశ్వర విగ్రహానికి గాజుల నాగరాజు పూలమాలలు వేసి బసవేశ్వరునికి నివాళులర్పించారు. ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.... ప్రజల సమస్యల పరిష్కారం కోసం బసవేశ్వరుడు కష్టపడ్డారని తెలిపారు. ఆర్థిక అసమానతలను రూపుమాపిన మానవతావాది బసవేశ్వరుడని కొనియాడారు. బసవేశ్వరుడు 12 వ శతబ్దంలో "అనుభవమఠం" ఏర్పాటు చేసి అందులో ప్రజలందరూ కూర్చొని సమస్యలపై చర్చించుకునే విధంగా కృషిచేసిన సంఘ సంస్కర్త బసవేశ్వరుడని పేర్కొన్నారు. వీరశైవ సమాజం నాయకులు మరియు గాజుల నాగరాజ, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడప చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి సాయిబాబా జిల్లా సంక్షేమ సూపరిండెంట్ జి. సునిత, రమ్య, రాజన్న, రంగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన, పౌరసరఫరాల శాఖ, బిసి సంక్షేమ శాఖా మంత్రి గంగుల కమలాకర్, కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, గ్రామ సర్పంచ్ కదారి శాంత శ్రీనివాస్

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**ధర్మాపురి మే 03 (ప్రజామంటలు):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ధర్మపురి ఆధ్వర్యంలో తీగల ధర్మారం, బుగ్గారం, మమ్మనూరు, సిరికొండ, సిరివంచకోట లలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా మర్కెటింగ్ సిసైటీ అధ్యక్షుకు డా. ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... రైతులు 17. తేమతో ను కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి.లు ఎడ్ల చిట్టిబాబు, భావినేని




రాజమణి - రాజేందర్, జెడ్పిటిసి బత్తిని అరుణ, జోగినిపిల్లి సుచందర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సౌళ్ల బీమయ్య, ఆంధ్ర సత్యానారాయణ రావు నేర్ల రాజేశం, డిరి కట్ల నక్క రాజు, నూసఫంచ్లు అయితేఖని "నూర లక్ష్మ ఉండాలు - ప్రభాకర్ రావు, మూల సుమలత్ - శ్రీనివాస్, బత్తుల తిరుపతి, చెన్నవల్ల దివ ప్రవీణ్, పాల్గొన్నారు.

కరీంనగర్ పట్టణంలో ముస్లిములకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి కృష్ణ కుమార్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు చల్ల హరిశంకర్



## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

**రుద్రంగి మే 03 (ప్రజామంటలు):** నేరాల నియంత్రణలో ప్రజల సహకారం తప్పనిసరిగా ఉండాలని రుద్రంగి మండల ఎస్సై ఛత్రు విజయ్ పేర్కొన్నారు. మంగళవారం మానాల గ్రామంలో ప్రజలకు సిసి కెమెరా లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... సీసీ కెమెరాలు ఏర్పాటు



చేయటంతో నేరాలను తగ్గించ వచ్చునని, నేరస్తులను సులభంగా గుర్తించే అవకాశాలు ఉంటాయని అన్నారు. సమాజానికి విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తు గ్రామాలకు వెళ్లే ముందు ఇంట్లో ఉన్న నగదు, బంగారాన్ని బ్యాంకులో దాచుకోవాలని కోరారు. నేరాల అదుపునకు సహకరించాలని పేర్కొన్నారు. చెడిపోయిన సిసి కెమెరాలను బాగు చేయించాలని తెలిపారు. కరోన మళ్ళీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అందరు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచించారు. యువత ఆన్లైన్ గేమ్స్, క్రికెట్ బెట్టింగ్స్ ఆడి మోసపోవద్దు అని యువత మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడు చేసుకోవద్దని సూచించారు. మత్తులో నేరాలు చేసి సమాజంలో నేరస్తులుగా మారవద్దని స్పష్టం చేశారు. గంజాయి వాడినా, సాగు, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## మల్యాలలో రంజాన్ పర్వదిన వేడుకలు

**మల్యాల మే 03 (ప్రజామంటలు):** ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించే రంజాన్ పండుగ మండలంలో ఘనంగా జరిగింది. నెల రోజులపాటు ఉపవాస దీక్షలుచేసి తమ ప్రత్యేకతను చాటుకున్న ముస్లిం సోదరులు మంగళవారం ఉదయమే లేచి తల స్నానాలు చేసి, కొత్త దుస్తులు ధరించి ఈద్గాలకు వెళ్ళి నమాజులు నిర్వహించారు. రంజాన్ పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో మసీదులను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. పెద్దఎత్తున ఈద్గాలలో ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకున్నారు. హిందువులు సైతం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మండల ఎన్ఎస్యుఐ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి మండల ముస్లింలకు రంజాన్ సోదరులకు రంజాన్ శభాకాంక్షలు తెలిపారు.

## ఎం.పీ. ని కలిసిన జగిత్యాల పద్మశాలి నాయకులు

**జగిత్యాల/ నిజామాబాదు మే 03 (ప్రజామంటలు):** నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను జగిత్యాల పట్టణ పద్మశాలి సేవా సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం ఆర్మూర్ లోని ఎంపీ కార్యాలయంలో పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ పట్టణ పద్మశాలి సేవా సంఘ కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్, నిర్మల్ జిల్లా భా.జ.పా. ఇంచార్జి మ్యాన మహేష్, జగిత్యాల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, కార్యదర్శి తాటిపాముల



వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు చింత కింది రవిచందు, కార్యదర్శి భోగ రాజు, కోశాధికారి మానపురి శ్రీనివాస్, సహాయ డైరెక్టర్ చెట్ పల్లి గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్ రావు పర్యటన సందర్భంగా సభా వేదిక పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల మే 03 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను, మాతా శిశు కేంద్రం, జనరల్ ఆసుపత్రి ప్రాంగణాలు, సభా



వేదిక తదితర పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, రేపు బుధవారం గౌరవ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు హరీష్ రావు పర్యటన సందర్భంగా పనులను అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. నియోజకవర్గ ప్రజలకు శుభ దినం అని అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మే 6న జరిగే రైతు సంఘర్షణ సభను విజయవంతం చేయాలి

**- టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి**

**హైదరాబాద్ మే 03 (ప్రజామంటలు):** మే 6వ తేదీన వరంగల్ లో జరుగబోయే రైతు సంఘర్షణ సభను విజయవంతం చేయాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో మంగళవారం నాడు విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ.... కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ టీపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన వరంగల్ లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో సాయంత్రం 4:00 గంటలకు జరిగే రైతు సంఘర్షణ సభకు ముఖ్యఅతిథిగా ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ



హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ నెల 6న ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా వరంగల్ లో నిర్వహించే రైతు సంఘర్షణ సభకు లక్షలాదిగా రైతులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**కోహెడ మే 03 (ప్రజామంటలు):** కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరెపల్లి గ్రామంలో లో పోలీస్ కళాబృందం సభ్యులచే ప్రజలకు



అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతోమంది తమ విలువైన డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతుంది. సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసే బ్యాంక్ సంబంధించిన వివరాలు ఓటీపీ తదితర నంబర్లు ఎవరికి తెలియపరచ కూడదు వాట్సాప్ లో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు. సైబర్ నేరం జరిగిన వెంటనే ఎం సి ఆర్ పి పోర్టల్ లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక్క గొప్ప ఆయుధం అని వారు తెలియజేశారు. టోల్ ఫ్రీ నెంబర్లు 1930, 100, 112 నాకు కాల్ చేసే తదితర అంశాల గురించి ఫిర్యాదు చేయవచ్చు మరియు మూఢనమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, సామాజిక రుగ్మతల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కోహెడ ఏ ఎస్ ఐ పవన్ కుమార్ మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి అని ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. బెల్టుషాపులను నిర్మూలించడానికి గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అత్యవసర సమయాల్లో 100 కు కాల్ చేయాలని పేకాట ఆడకూడదని వరకట్నం తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావుడియా సరోజన, గ్రామ విపిఓ రమేష్ నాయక్, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరుడి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తాం : మంత్రి గంగుల

**కరీంనగర్ మే 03( ప్రజామంటలు):** సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త బసవేశ్వరుడి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. కరీంనగర్



సుభాశ్ నగర్ 23వ డివిజన్ లో వీరశైవ మహాసభ ఆధ్వర్యంలో మహాత్మ శ్రీ బసవేశ్వర 889 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీర శైవ కులస్థుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీర శైవుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు మహాత్మ బసవేశ్వరుని ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మనదేశంలో లాగా పాశ్చత్య దేశాలలో కులాలు కనిపించవని, అందుకే ఆ దేశాలు అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నాయన్నారు.

నాటి కాలంలోనే కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన బసవేశ్వరుని విగ్రహాన్ని నగరంలో ప్రతిష్టించేందుకు కృషి చేస్తానన్నారు. అంతే కాకుండా 5 లక్షల రూపాయలతో వీరశైవులకు కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై. సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, ఆర్ష మల్లేశం, ఎడ్ల అశోక్, శంకరయ్య పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్, "రంజాన్ పండుగ"

**జగిత్యాల మే 03 (ప్రజామంటలు):** ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచి నీళ్ల బావి సమీపంలో ఉన్న ఈద్గా మరియు చారిత్రాత్మక



ఖిల్లా, జామా మసీదు తదితర ప్రాంతాల్లో ముస్లింలు పెద్ద ఎత్తున చేరుకొని రంజాన్ ప్రార్థనలు నిర్వహించారు. గత రెండు సంవత్సరాలుగా కరోనా మహమ్మారి మూలంగా.. సామూహికంగా రంజాన్ పర్వదినం జరుపుకోలేని పరిస్థితుల నుంచి తేరుకొని.. ఈ సంవత్సరం తమ 30 రోజుల రంజాన్ ఉపవాస దీక్షలు ఘనంగా జరుపుకొని మంగళవారం పవిత్ర రంజాన్ పండుగ ఈద్ ఉల్ ఫితర్ ప్రార్థనలను సామూహికంగా నిర్వహించుకున్నారు. ముందుగా మంచి నీళ్ల బావి సమీపంలోని ఈద్గా వద్ద ముస్లింలు పెద్ద ఎత్తున చేరుకొని ప్రార్థనకు సమాయత్తం కాగా, మత పెద్దలు వారితో ప్రార్థనలు నిర్వహింప చేశారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా చారిత్రాత్మక ఖిల్లాలోనూ... అనంతరం పట్టణంలోని జామా మసీదులో ముస్లిం ప్రార్థనలు చేసుకొని తమ ఉపవాస దీక్షను విరమించారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ డా. శ్రావణీ ప్రవీణ్, కమిషనర్ స్వరూపరాణి, మరియు వివిధ పార్టీ ల నాయకులు ఆయా ప్రాంతాలకు చేరుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు, కొనుగోళ్ళు మరిచారు

**టిడిపి హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్**

**హుస్నాబాద్ మే 03 (ప్రజామంటలు):** వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పది రోజులు గడుస్తున్న వడ్లు కొనుగోలు




చేయడం లేదని బత్తుల శ్రీనివాస్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .... కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఇన్ని రోజులు నాంచి చివరకు వడ్ల కొనుగోలు రాష్ట్ర ప్రభుత్వం చేపడు తము అని ప్రకటించినప్పటికి ఐ.కే.పి, పీ.ఏ. సీ.ఎస్ అధికారులు వడ్ల కొనుగోలు చెయ్యడంలో పూర్తిగా విఫలం అవుతున్నారని, వరికోతలు ప్రారంభం అయి నెల రోజులు గడుస్తున్న అధికారులు హడావిడిగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పది రోజులు గడిచిన ఇప్పటి వరకు వడ్లు కొనుగోలు జరపకపోవడం తో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో కనీస వసతులు లేక వడ్లు ఆరబోసే రైతులకు మంచి నీటి సౌకర్యం కల్పించడంలో విఫలం అయినారని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు పరదాలు అందుబాటులో ఉంచకపోవడం తో రైతులు కిరాయిలు కట్టలేక అధిక భారం తో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోని కేంద్రాల వద్ద ఉన్న వడ్లను కోనుగోలు చేయాలని, అలాగే కేంద్రాల వద్ద రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించలని డిమాండ్ చేశారు. లేని పక్షాన టీడీపీ అధ్వర్యంలో లో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం అని హెచ్చరించారు.

## మిత్ర హెూలిస్టిక్ హెల్త్ సొసైటీ ప్రారంభం

**సికింద్రాబాద్ మే 03 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్ పల్లిలోని అక్షయ తృతీయ శుభదినం మంగళవారం మిత్ర



హెూలిస్టిక్ హెల్త్ సొసైటీ ని స్టాన్లీ ఇంజనీరింగ్ కళాశాల అధినేత ప్రదీప్ రెడ్డి, ప్రముఖ విద్యావేత్త పురుషోత్తం రెడ్డిలు ప్రారంభించారు. వేదపండితుల మంత్రోశ్చరణాల మధ్య సాయంత్రం వేళ శుభ ముహుర్తాన కొత్త ఎన్జీవో సంస్థకు శ్రీకారం పెట్టినట్లు ప్రెసిడెంట్ కిదాండి శ్రీనివాస్, సెక్రటరీ లక్ష్మీరెడ్డి లు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాస్, లక్ష్మీరెడ్డి లు మీడియాతో మాట్లాడుతూ...పాన్ ఇండియా ప్రాజెక్ట్ లో భాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహించడానికి ఉద్దేశించి, మిత్ర హెూలిస్టిక్ హెల్త్ సొసైటీని ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళల సాధికారత, హెల్త్ కేర్ , చిన్నారుల విద్య అభివృద్ధి, పేదరిక నిర్మూలన తదితర అంశాలు ఏజెండా గా తమ సంస్థ పనిచేస్తుందని శ్రీనివాస్, లక్ష్మీరెడ్డిలు వివరించారు. సీ.ఎస్.ఆర్ అంశాలపై ఆయా కార్పొరేట్ కంపెనీలతో చర్చించి, సామాజిక సేవా కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. కార్య క్రమంలో ఎన్.టీ.పీ.సీ సీ ఎస్ ఆర్ హెడ్ లింకన్, టెక్ మహేంద్ర మాజీ సీఈవో వీసీ కుమార్, భారతి సిమెంట్ భార్గవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తికోసం కన్న తల్లిని వేధిస్తున్న కుమారులు

**పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నం**

**చావు, బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న వృద్దురాలు**

**బుగ్గారం / జగిత్యాల మే 03 (ప్రజామంటలు):** జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైనం. జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండలంలోని చిన్నపూర్ గ్రామానికి చెందిన ముసికే గంగమ్మకు రాజేశం, రాజలింగం, లింగం, రాజిరెడ్డి లు నలుగురు కుమారులు ఉన్నారు. భర్త నర్సయ్య 5 సంవత్సరాల క్రింతం ఆనారోగ్యంతో మృతి చెందాడు. గంగమ్మ కు రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రాంగి లో ఉన్న ఆస్తిని నలుగురు కుమారులు సమానంగా పంచి ఇచ్చి గంగవ్వ మాత్రం కొడుకులకు ఆస్తి ఇచ్చినప్పటి నుండి చిన్నపూర్ లో ఉన్న తన పాత ఇంటిలో ఉంటూ బతుకు జీవనము సాగిస్తోంది. కాటికీ కాలు చాపిన వృద్దురాలిని తన ముగ్గురు కుమారులు పట్టించుకోక పోవడంతో పాటు తన పెద్ద కుమారుడు రాజేశం పాత ఇల్లును కూల్చివేసి ఆస్తిని దక్కించుకోవాలని తల్లిని వేధిస్తున్నాడు. చిన్న కుమారుడు రాజిరెడ్డి ఇంటి వద్ద ఉంటున్న వృద్దురాలు తన ఆస్తిని పెద్ద కుమారుడు అనుభవించాలని చూస్తున్నాడని పేర్కొంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన ప్రయోజనం చేకూరలేదు. దీంతో మనస్థాపానికి గురైన వృద్దురాలు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చావు, బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది.





## పరామార్శించిన ఎంఎల్‌సి జీవన్ రెడ్డి

**బుగ్గారం మే 03 (ప్రజామంటలు):** బుగ్గారం మండలం శెకల్ల గ్రామంలో రెండు రోజుల క్రితం జగిత్యాల సిగ్మా హాస్పిటల్ లో మరణించిన కత్తరపాక మధుకర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్‌సి తాటిపర్తి జీవన్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్. వారి వెంట గొల్లపల్లి సర్పంచ్ ముస్కు ఇశాంత్ రెడ్డి, ఇస్రాజ్పల్లి సర్పంచ్ చిర్ర గంగాధర్, భీంరాజ్ పల్లి సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, గాలిపల్లి వెంకన్న, చౌలమద్ది శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.



లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో స్థానిక ధనలక్ష్మి స్టీల్ మర్చంట్ లయన్ నాగమల్ల సంతోష్ షాప్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు. పాల్గొన్న జనగామ ఎసిపి గజ్జి కృష్ణ, సిఐ శ్రీనివాస్, ప్రెసిడెంట్ గట్టు శ్రీనివాస్, కృష్ణ జీవన్ బజాజ్, గొడిశాల శివరామకృష్ణ, గట్టు వెంకన్న, అమర్నాథ్, దారం వీరన్న, పరశు సిద్ధులు, కొత్తూరి రాజేశ్వర్, గోరంట్ల దేవేందర్, తాడూరి సంతోష్, కూరపాటి విద్యాసాగర్, బచ్చు శ్రీనివాస్ చిట్టిమల్ల భుజకార్.



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామం టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షారూఖ్ స్వగృహంలో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి దాసరి ప్రవీణ్ కుమార్ నేత. వెంట మహమ్మద్ పాషా, మహమ్మద్ ఖాదర్, గౌస్, అజీజ్, తెలుగు యువత పార్లమెంట్ ప్రధానకార్యదర్శి బండారుపెల్లి ఆంజనేయ గౌడ్ తదితరులున్నారు.

## విప్లవ సమతామూర్తి బసవేశ్వరుని ఆదర్శాలు సదా అనుసరణీయం

**పాలకుర్తి మే 03 (ప్రజామంటలు):** వివక్షలేని సమాజాన్ని కాంక్షించిన విప్లవ సమతామూర్తి బసవేశ్వరుడని ప్రముఖ కవయిత్రి సొన్నాయిల కృష్ణవేణి అన్నారు. సోమనాథ కళాపీఠం ఆధ్వర్యంలో విశ్వగురు మహాత్మా బసవేశ్వరుని 889 వ జయంతి కార్యక్రమం మంగళవారం పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో జరిగింది. కార్యక్రమానికి డాక్టర్ రాపోలు సత్యనారాయణ అధ్యక్షత వహించగా కృష్ణవేణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో గూడూరు లెనిన్. లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ రాపాక విజయ్. దేవస్థాన అభివృద్ధి మండలి అధ్యక్షుడు వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ,



కార్యనిర్వహణ అధికారి నందూరి రజని కుమారి, ప్రధాన అర్చకుడు దేవగిరి రామన్న, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, అనిల్ శివాచార్య, కొండపల్లి కుమారస్వామి, జక్కుల రవీందర్, దూడం శ్రీకాంత్, క్రాంతి శివసాగర్, కాటబత్తిని సోమేశ్వర్, రాజ్యలక్ష్మి, శ్యామల, దేవస్థాన సిబ్బంది బండారి శ్రీనివాస్, మేరుగు మధుసూదన్, బెల్లి యాకయ్య, గొల్లపల్లి రాజశేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండలో 'సీనియర్ కబడ్డీ' సెలెక్షన్స్

**భీమదేవరపల్లి మే 03 (ప్రజామంటలు):** భీమదేవరపల్లి జోన్ సీనియర్ కబడ్డీ సెలెక్షన్స్ మే 5 న, సాయంత్రం 4 గంటలకు కొత్తకొండ జడ్పీ హైస్కూల్లో సీనియర్ మహిళల మరియు పురుషుల కబడ్డీ సెలెక్షన్స్ నిర్వహించ బడుతాయని పీఈటీ సునీల్ తెలిపారు. భీమదేవరపల్లి జోన్ (భీమదేవరపల్లి మండలం, ఎల్కతుర్తి మండలం, కమలాపూర్ మండలం) మండలాల క్రీడాకారులు పాల్గొనవచ్చని తెలిపారు. ఇందులో పాల్గొనే పురుషులు 85 కిలోలు మహిళలు, 75 కేజీలు ఉండాలన్నారు. ఈ సెలక్షన్ కి మండల కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మాచర్ల కుమారస్వామి గౌడ్, అధ్యక్షులు రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు నక్క కృష్ణ, గౌరవ అధ్యక్షులు ఎస్. రవీందర్, వెంకన్న, ఎల్కపల్లి శ్రీనివాస్, సీనియర్ పీఈటీలు వెంకస్వామి మరియు మాచర్ల కర్ణాకర్, సందీప్, మధుకర్, విజయ్, స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సెలక్షన్ లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈ నెల 8 న వేలేరులో జరిగే హనుమకొండ జిల్లా మొదటి ఇంటర్ జోనల్ సూపర్ లీగ్ టోర్నమెంట్ లో భీమదేవరపల్లి జోన్ నుండి ప్రాతినిత్యం వహిస్తారని తెలిపారు.



రంజాన్ పండుగ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో స్వీట్స్ పంపిణీలో పాల్గొన్న జనగామ డిసిపి సీతారాం, మున్సిపల్ చైర్మన్ పోకల జమున, కౌన్సిలర్ అనిత, పోకల లింగయ్య, ఏసిపి కృష్ణ, సిఐలు ఎస్సైలు.

## జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో

# బసవ జయంతి వేడుకలు

**జగిత్యాల మే 03 (ప్రజామంటలు):** సమాజంలోని కుల, మత వర్ణ వ్యవస్థను రూపుమాపేందుకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి బసవేశ్వరుడని జిల్లా అదనపు ఎస్పీ రూపేష్ ఐపీఎస్ అన్నారు. బసవేశ్వరుడి 889వ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమ0 లో బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ... సామాజిక సమభావన, అంటరానితనం, లింగ, కుల, వివక్షతలను రూపుమాపడంలో బసవేశ్వరుడు చేసిన కృషి చాలాగొప్పదని పేర్కొన్నారు. బసవేశ్వరుడి ప్రవచనాలను ఆచరిస్తూ సమసమాజ నిర్మాణం కోసం అందరం కృషిచేద్దామని పేర్కొన్నారు. మహాత్మ బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడవడమే, మనం ఆయనకిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆర్ఐ నవీన్, ఆర్ఎస్ఐ మల్లేశం, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు

# ప్రారంభించక రైతుల ఆవేదన

**కరీంనగర్ రూరల్ మే 03 (ప్రజామంటలు):** కరీంనగర్ రూరల్ మండలలోని నగునూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించక రైతుల ఆవేదన చెందుతున్నారని, కేంద్రంలో గత 15 రోజులుగా రైతులు పండించిన పంటను తరలింపు. రేపు మాపు అంటూ మంత్రి అందుబాటులో లేదని ధాన్యం కొనుగోలు జాప్యం చేస్తున్నారు. అకాల వర్షాలు పడితే అరుకాలం కష్టం వృధా, అప్పులు తప్పవని అన్నదాతల ఆవేదన చెందుతున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆందోళన వ్యక్తంచేశారు. ఆయన మాట్లాడుతూ.... వెంటనే ధాన్యం కొనగోలు చేయాలని రైస్ మిల్లర్లు, అధికారులు ఇబ్బందులకు గురి చేయవద్దని మరియు తాలు, తరుగు పేరుతో రైతులను దోచుకుంటే మంత్రి గంగుల కమలాకర్ గారు చెప్పిన విధంగా రైస్ మిల్లర్లు అధికారులు ఇబ్బందులకు గురి చేయవద్దని లేని ఎడల పూర్తి బాధ్యత మంత్రి గంగుల కమలాకర్ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే అడ్డుకుంటాం అని హెచ్చరించారు. రూరల్ మండలలో ఏ గ్రామంలో అయిన రైతులను ఇబ్బందులకు గురి చేస్తే తెలియ పరచగలరు. భారతీయ జనతా పార్టీ మండల శాఖ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని తెలిపారు.



## అంగరంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణం

**జగిత్యాల మే 03 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా పొలాస మండలంలో వెలసిన శ్రీ పొలస్తేశ్వర స్వామి దేవస్థానంలో త్రైఆహానికి బ్రహ్మోత్సవల సందర్భంగా మంగళవారం ఉమా సహిత శివ కళ్యాణం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా సాగింది. అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం కొనసాగింది. బుధవారం సాయంత్రం 5:00 గంటలకు రథోత్సవం కలదని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని



స్వామి కృపకు పాత్రులు కావాలని నిర్వాకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్, ఆలయ చైర్మన్ ఎం. కొండల్ రావు, వైస్ చైర్మన్ రంగు రాజయ్య, ఈ వో వేణుగోపాల్, పుట్ట నాగరాజు, ఎన్నాకుల అశోక్, భారతపు భూమయ్య, గడ్డి చిన్న మల్లయ్య, షేర్ల మహేష్, గుండేటి బేబి రాజు, కొండపల్కుల వినిత, అటుకుల తిరుపతమ్మ, ఈర్ణం గంగరాజం, పూజారులు గోవర్ధన్, గోపాల్, మేనేజర్ కొంద్ర రవి తదితరులు హాజరయ్యారు.

## ఈఓ ధనంజయ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఈశ్వర్

**ధర్మపురి మే 03 (ప్రజామంటలు):** పొలాస దేవస్థానం కార్యనిర్వహాధికారిగా పని చేస్తూ, ఇటీవలే గుండె పోటుతో అకాల మరణం చెందిన ధర్మపురి పట్టణ వాస్తవ్యులు సంగనబట్ల దనుంజయ శర్మ కుటుంబాన్ని మంగళ వారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. కరీంనగర్ డీసీఎంఎస్ చైర్మెన్ చైర్మన్



శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ అయ్యోరి చైర్మన్ రాజేష్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సునీల్ కుమార్, సంగనబట్ల రామక్రిష్ణయ్య, తెరాస నాయకులు కిరణ్మయి సాంబమూర్తి, సంగి శేఖర్ ఉన్నారు.

## డిజిపికి ఫిర్యాదుచేసేందుకు వెళ్తుండగా..కెఏ పాల్ గృహ నిర్బంధం

**హైదరాబాద్,మే3:** ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్‌ను పోలీసులు గృహనిర్భంధం చేశారు. డీజీపీ మహేందర్ రెడ్డిని కలిసేందుకు ఇంటి నుంచి కేఏ పాల్ బయలుదేరారు. ఈ క్రమంలో పోలీసులు.. కేఏ పాల్‌ను ఇంటి వద్దనే అడ్డుకున్నారు. అనుమతి లేదని హౌస్ అరెస్ట్ చేశారు. సోమవారం తనపై జరిగిన దాడి గురించి డీజీపీకి ఫిర్యాదు చేస్తానని.. అందుకే వెళ్తున్నట్లు చెప్పినప్పటికీ.. పోలీసులు ఆయన్ని గృహనిర్భంధం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించడానికి కేఏ పాల్ వెళ్తుండగా.. ఆయనపై తెరాస నేత చేయి చేసుకున్నారు. సిద్దిపేట జిల్లా జక్కపూర్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కేఏపాల్ పర్యటనకు అనుమతి లేదని.. జిల్లాకు రాకుండా పోలీసులు అడ్డుకొనే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న తెరాస శ్రేణులు అక్కడికి చేరుకున్నారు.

# సాధన ద్వారానే సకల సమస్యల పరిష్కారం

## సద్గురు అనిల్ కుమార్ జ్యోషి స్వామీజీ

ప్రపంచంలో అనితర సాధ్యాలు ఏవీ ఉండవని, సాధనల ద్వారా సర్వ సమస్యలు పరిష్కారం కాగలవని హైదరాబాద్ శ్రీనిఖిల్ చేతనా కేంద్ర వ్యవస్థాపకులు, నిర్వాహకులు సద్గురు అనిల్ కుమార్ జ్యోషి స్వామీజీ ఉద్ఘాటించారు. సుప్రసిద్ధ ప్రాచీన ధర్మపురి పుణ్యక్షేత్రంలో ఉదయ్ జ్యోషి, శేషు శర్మల మార్గదర్శకత్వంలో, కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాలకు చెందిన 108మంది శిష్య బృందంతో మంగళవారం అక్షయ తృతీయ సందర్భంగా నిర్వహించిన లక్ష్మీ నరసింహ మూల మంత్ర జప హవన కార్యక్రమ నిర్వహణ సందర్భంగా అనిల్ కుమార్ జ్యోషి మాట్లాడుతూ, నారసింహ మూల మంత్ర జపాలు పూర్తి చేయడం జరిగిందని, దానికి ముగింపుగా ఏటా నిర్వహిస్తున్న క్రమంలో ధర్మపురి నారసింహ సన్నిధిలో దశాంశ పద్ధతిన మూలమంత్ర హవన కార్యక్రమం జరుపుతున్నా మన్నారు. మంగళవారం ఉదయం దేవస్థానంలో కలశ, గణ పతి పూజతో ప్రారంభించి, మాతృక, స్వస్తి, పుణ్యాహవాచనం, సర్వతోభద్ర మండల పూజ, శ్రీ లక్ష్మీ నరసింహ స్థాపన, పూజాదికాలు, హెూమాదులు, సాయంత్రం పొన్నచెట్టు సేవాది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 7నుండి బోధన్ లో నూతన నిర్మిత నిఖిల్గాం నందు నార సింహ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.

**లక్ష్మీ నరసింహ మూల మంత్ర హవనం**

మంగళవారం అక్షయ తృతీయ సందర్భాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ శ్రీనిఖిల్ చేతనా కేంద్ర వ్యవస్థాపకులు అనిల్



కుమార్ జ్యోషి స్వామీజీ ప్రత్యక్ష పర్యవేక్షణలో, లక్ష్మీ నారసింహ మూలమంత్ర హవన కార్యక్రమం నిర్వహించారు. ఉదయ దత్ జ్యోషి మార్గదర్శ కత్వంలో, రావులపెల్లి శేషు శర్మ ఆధ్వర్యంలో, దశాంశ పద్ధతిన మహా మంత్ర జప హవనాది కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన స్వామీజీ శిష్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# ధర్మపురిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**ధర్మపురి మే 03 (ప్రజామంటలు):** ప్రాచీన సనాతన సాంప్రదాయాలకు నిలయమైన ధర్మపురి క్షేత్రంలో బుధవారం ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలు ఘనంగా, వైభవోపేతంగా జరిగాయి. పవిత్ర పర్వదినాన ముస్లిం సోదరులు సాంప్రదాయ రీతిలో రంజాన్ పండుగ జరుపుకున్నారు. మస్జిదే సులేమాన్ షాహీ ముక్తి జుబెర్ నమాజ్ పఠించి సందేశం ఇచ్చారు. హాఫీజ్ అహ్మద్, అన్వర్ ఖాన్, అజ్మత్ అలీ, అఫ్జల్, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు యూనస్, ఇసాక్, ఆసిఫ్, ఇక్రం, షబ్బీర్, అలీమ్ ఆధ్వర్యంలో, ఈద్గాహ్ వద్ద వేల సంఖ్యలో సామూహిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మస్జీద్ ఇబ్రహీంలో ఇమామ్ హాఫిజ్ అహ్మద్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్, ఇలాయస్, నజీర్ అలీ, అఫ్జల్, హుస్సేన్, ఇసాక్, ఇక్రామ్, హాఫిజ్, ముజాహిద్, రజాబ్ అలీ, జమాల్, రవుఫ్ తదితరులు పాల్గొన్నారు.



# బసవేశ్వరుడి ఆశయాలు సాధించాలి



**జగిత్యాల మే 03 (ప్రజామంటలు):** సామాజిక విప్లవకారుడు బసవేశ్వరుడు ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీ బీసీ జే ఎసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం మహాత్మా బసవేశ్వరుడి 889 వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రం లోని మహాత్మా బసవేశ్వరుడు విగ్రహానికి పూలమాల వేసి ఘన0గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులరహిత సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు బసవేశ్వరుడనీ కొనియాడారు. దానం, ధర్మం, సమ సమాజం కోసం పాటుపడిన సామాజిక వేత్త అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో బసవేశ్వర జయంతి ఉత్సవా లను అధికారికంగా ప్రభుత్వం నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి విజయ్, ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్, జిల్లా అధ్యక్షుడు కొండా లక్ష్మన్, కార్యదర్శి ములస్తం శివప్రసాద్, యువజన అధ్యక్షుడు కూసరి అనిల్ కుమార్, కార్యదర్శి పంబాలా రాం కుమార్, మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరీ, జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ, విద్యార్థి ఉమ్మడి జిల్లా టీ విద్యార్థి జెఎసి అధ్యక్షుడు దోనూరీ భూమా చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎల్.సి పల్లా రాజేశ్వర్ రెడ్డి కనపడటం లేదని

# నిరుద్యోగుల వినూత్న నిరసన పోస్టర్ల విడుదల

**జనగామ మే 03 (ప్రజామంటలు):** వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికల్లో నిరుద్యోగులను మభ్యపెట్టి గెలిచి కనపడటం లేదని జనగామ నిరుద్యోగులు ఎం.ఎల్.సి



పల్లా రాజేశ్వర్ రెడ్డి పోస్టర్లకు నిప్పంటించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ... ఎం.ఎల్.సి ఎందుకు జనగామ రావడం లేదు? చేస్తానన్న హామీలని ఎందుకు తప్పుతున్నారని నిలదీశారు. ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి గౌడ్ మాట్లాడుతూ.... నిరుద్యోగులకు ఉచిత కోచింగ్, నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిజివిపి జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్ మాట్లాడుతూ.... ఎం.ఎల్.సి. మోసపూరిత వాగ్దానం చేసి, నిరుద్యోగులకు ఉపాధి హామీ ఇచ్చి తప్పించుకొని తిరుగుతు న్నారని ఆరోపించారు. వి.ఎస్.ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆసర్ల సుభాష్ మాట్లాడుతూ పట్టభద్రుల ఆత్మహత్యలకు ముఖ్య కారకుడు, ప్రభుత్వ యూనివర్సిటీలను భ్రష్టు పట్టిస్తున్న వ్యక్తి పల్లా అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సేవ్ జనగామ కేంద్ర కమిటీ సభ్యుడు కొంద్ర ప్రవీణ్, టిజివిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్, వెంపటి అజయ్, ఎన్.ఎస్.యు.ఐ ముకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా బసవ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్ పర్సన్

**జగిత్యాల మే 03 (ప్రజామంటలు):** శ్రీ మహాత్మా బసవేశ్వర 889 జయంతి సందర్భంగా పట్టణం లోని బసవేశ్వర కూడలి దగ్గర వీర శైవ సమాజం ఆధ్వర్యంలో ఘనంగా బసవేశ్వర మహాత్మ బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి నారికేలం సమర్పించారు. అనంతరం పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్, పాల్గొన్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ మహాత్మ బసవ ఆనాటి సామాజిక దురాచారాలను రూపుమాపడానికి ఎంతగానో కృషి చేశారు. కుల వ్యవస్థ నిర్మూలనకు చేసిన కృషితో సమ సమాజ స్థాపనకు తోడ్పడిం దన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ స్వరూప



రాణి,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం, కౌన్సిలర్ పంబాల రామ్ కుమార్, నాయకులు బాలే.శంకర్, ములస్తపు శివ ప్రసాద్, దూమాల రాజ్ కుమార్, ఆరుముళ్ల పవన్, చందా పృథ్వీ, కావేటి నవీన్, అడువాల లక్ష్మణ్, నాచుపల్లి రెడ్డి, శ్రీనివాస్, తదితరులతో పాటు వీర శైవ సమాజం అధ్యక్షులు కంది కైలాసం, ప్రధాన కార్యదర్శి శివకుమార్ సభ్యులు గాజులరాజేందర్, నాగేంద్రం, సంగని రాజవీరు, సూరం వీరన్న, క్యాతం వేణుగోపాల్, పూడే కిరణ్, పాల్గొన్నారు.



# కొడకండ్ల హైస్కూల్లో పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం

**జనగామ మే 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కొడకండ్ల మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ లో 1995 -1996 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు పి. వేంకటాద్రి అధ్యక్షత వహించగా వ్యాఖ్యాతగా ఇదే బ్యాచ్ విద్యార్థి, జనగామ జిల్లా కవి, గాయకులు, కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరాచారి వ్యవహరించారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటి చైర్మెన్ ఎం. లింగయ్య ,అప్పటి ఎస్.ఎస్.సి బ్యాచ్ ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి, కె .సత్తయ్య, ఉపాధ్యాయులు ధర్మారెడ్డి, దయానంద్ , కొమురయ్య, సోమాభిక్షం, చంద్రయ్య, వెంకన్న, బ్రహ్మయ్య, అమృత రెడ్డి, కృష్ణమూర్తి, ఉపేందర్, ఉపేంద్రాచారి పాల్గోని సందేశాన్ని ఇచ్చారు. గత స్మృతులను నెమరువేసుకున్నారు. అటెండర్లు నీలకంఠం, అచ్చయ్య పాల్గొన్నారు. విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఆత్మీయ సన్మానం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. 26 సంవత్సరాల తరువాత కలుసుకున్న అనందాన్ని కోలాటం,ఆటపాటలతో సంస్కృతిక కార్యక్రమాలతో పంచుకున్నారు. బరువెక్కిన జ్ఞాపకాల హృదయంతో వీడ్కోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, నర్మెట శ్రీనివాస్, లింగయ్య, లింగన్ యాదవ్, రామదాస్, వెంకట సోములు నిర్వహణ బాద్యతలు అద్భుతంగా నిర్వహించారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు 80 మంది వరకు పాల్గోన్నారు.

## రాహుల్ గాంధీ రైతు సంఘర్షణ సభ

# విజయవంతం చేయాలి

**జనగామ మే 03 (ప్రజామంటలు):** మే 6వ తేదిన వరంగల్‌లో జరిగే రాహుల్ గాంధీ రైతు సంఘర్షణ సభ విజయవంతం చేయాలని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ అధ్యక్షత ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి బూతు నుంచి 200 మంది వచ్చేవిధంగా ఏర్పాటు చేస్తున్నామని, నియోజకవర్గ వ్యాప్తంగా






రైతులు అందరు సభకు వచ్చే విధంగా చూస్తామని అన్నారు. ప్రతి రైతు సభకు రావాల్సిందిగా శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉడత రవి నాయకులు కట్ట కృష్ణ, రంగు రవి, పట్టురి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల లక్ష్మయ్య, జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజిద్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, మహేశ్వరం, శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు మధు బిచ్చు నాయక్, పిట్టల రాజు, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ యాజ్, మాజిద్ మీర్జా, దేవర సత్తయ్య, కొండ శ్రీనివాస్, జనగామ పట్టణ 14వ వార్డు అధ్యక్షులు సుల్తాన్, గోవింద రెడ్డి, సర్వర్, ఆజం, పులిగిల్ల శివ యాదవ్, బెజడి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మే 6న రైతు సంఘర్షణ సభను విజయవంతం చేయాలి

## యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి, బోయిని నరేష్

**చిగురుమామిడి మే 03 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి బోయిని నరేష్ మాట్లాడుతూ.... మే 6 కాంగ్రెస్ పార్టీ అధినాయకులు రాహుల్ గాంధీ వస్తున్న సందర్భంగా రేకొండ గ్రామం నుండి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు ముఖ్యంగా రైతులు వరంగల్ లో జరిగే రైతు



సంఘర్షణ సభకు తరలిరావాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీ కి రాహుల్ గాంధీ గారికి పర్మిషన్ ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించినందుకు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ తో పాటు, 18 మంది ఎన్ఎస్‌యూఐ నాయకులను అరెస్టు చేసి, నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి వేధించడం దుర్మార్గమని విమర్శించాడు. అరెస్ట్ అయిన వారిని వెంటనే విడుదల చేయాలని బోయిని నరేష్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గంద్రతి రామయ్య, పడాల శ్రీను, గాజపాక సునీల్, బొట్ల రాజయ్య, బేరి మల్లయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కవితకు ఆటా ప్రతినిధుల ఆహ్వానం

**హైదరాబాద్,మే3:** టీఆర్ఎస్ ఎన్నారై కో-ఆర్డినేటర్ మహేష్ బిగాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆటా ప్రతినిధులు హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కలిశారు. వాషింగ్టన్ డీసీలో జూలై 1 నుంచి 3 వరకు జరిగే ఆటా 17వ మహాసభలకు రావాలని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆటా ప్రతినిధులు మాట్లాడుతూ.. అమెరికా నలుమూలల నుంచి దాదాపు 15,000 మంది మహాసభలో పాల్గొంటున్నారని తెలిపారు. అలాగే ఈ సారి తెలంగాణ రాష్ట్ర పెవిలియన్‌ని ఏర్పాటు చేయనున్నట్లు.. అందులో మన ఊరు -మన బడి, బతుకమ్మ, తెలంగాణ టూరిజం, వివిధ రకాల ఏర్పాట్లు చేస్తున్నామని వారు ఎమ్మెల్సీ కవితకు వివరించారు. భవిష్యత్ తరాలకు మన బతుకమ్మ విశిష్టత గురించి తెలిపేందుకు బతుకమ్మ పై ఇంగ్లీష్‌లో పుస్తకాన్ని ముద్రిస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆటా అధ్యక్షుడు భువనేశ్ భుజాల, శరత్ వేముల, జయంత్ చల్ల, వేణు సంకినేని తదితరులు ఉన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com